WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 03, 2024 | సంపుటి - 20 | సంచిక 324 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## స్కూల్‌లో బాలికపై లైంగిక దాడి

**9వ తరగతి విద్యార్థి వికృత చేష్టలు | స్కూలు ఎదుట చిన్నారి బంధువుల ఆందోళన**

**హైదరాబాద్, నినాదం:**

▶▶ 2లో..



హైదరాబాద్ నగరంలో దారుణం జరిగింది. ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఓ బాలికపై లైంగిక దాడి చేశాడు ఓ బాలుడు. క్లాస్ రూంలోనే ఈ దాడి జరిగినట్లు ఆ చిన్నారి చెబుతోంది. ఈ విషయం శుక్రవారం వెలుగులోకి రావటం సంచలనంగా మారింది. విషయం తెలిసిన చిన్నారి పేరంట్స్ స్కూల్ ఎదుట ఆందోళనకు దిగారు. స్కూల్ లో ఇంత జరుగుతుంటే టీచర్లు ఏం చేస్తున్నారంటూ చిన్నారి పేరంట్స్, బంధువులు నిలదీస్తున్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల




## నోటిఫికేషన్లు..పరీక్షలు.. తేదీల వివరాలు ప్రకటన



- అసెంబ్లీలో ప్రకటించిన డిప్యూటీ సిఎం భట్టి
- గతంలో అస్తవ్యస్త విధానాలతో నిరుద్యోగులకు నిరాశ
- ఇచ్చిన హామీ మేరకు ముందుకు వెళుతున్నామని వెల్లడి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు.

**హైదరాబాద్,ఆగస్ట్2(నినాదం):**

జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్`1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్`2ను డిసెంబరులో, గ్రూప్`3 నవంబరులో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభు త్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

తరువాయి 2లో..

## ధరణి పేరుతో నాటి ప్రభుత్వం దగా

**గుంట భూమి కూడా అమ్ముకోలేని దుస్థితి**

- ప్రైవేట్ కంపెనీకి ధరణి అప్పగించడంతో సమస్యలు
- విదేశీ కంపెనీ చేతిలో తెలంగాణ భూముల వివరాలు
- బిఆర్ఎస్ నిర్వాకం.. రైతులకు శాపంగా మారింది
- ధరణిని భూమాతగా మార్చడంపై పొంగులేటి వివరణ
- గతంలో అనేక సమస్యలు వచ్చాయన్న సీతక్క
- అందరితో చర్చించే ధరణిని తెచ్చామన్న పల్లా

**హైదరాబాద్, నినాదం:**




ధరణి స్థానంలో భూమాతను తీసుకుని వస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కేబినేట్ ఆమోదంతో దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ధరణితో గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిరదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో పొంగులేటి ధరణి పై మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వాసంలో ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం ధరణిని ఐఎల్ ఎఫ్ కంపనీకి అప్పగించారని మండిపడ్డారు.

02



## తెలుగువర్సిటీకి సురవరం పేరు

**అందరు ఆమోదిస్తే అభ్యంతరం లేదు**

**శాసనసభలో సిఎం రేవంత్ ప్రకటన**

**హైదరాబాద్, నినాదం:**

2లో..

తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందరూ సహకరిస్తే సురవరం ప్రతాప రెడ్డి పేరు పెడదామని ఆయన సభ్యులను కోరారు. ఈ ప్రతిపాదనపై కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదన చేశారు. సురవరం ప్రతాప రెడ్డి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ వైతాళికుడని అన్నారు.



## నీట్‌లో విస్తృతస్థాయి లోపాలు జరగలేదు

- లీక్ కేవలం బీహార్, జార్ఖండ్‌లకే పరిమితం
- పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదు
- మరోమారు కీలక వ్యాక్యలు చేసిన సుప్రీం

వివరాలు 2లో..

## సోషల్ మీడియాలో మార్ఫింగ్‌లపై కఠిన చర్యలు

- అసెంబ్లీ వ్యవహారాల రికార్డింగ్..మార్ఫింగ్ నేరం
- సివిల్ కోర్టు సవరణ బిల్లు ప్రవేశ పెట్టిన శ్రీధర్ బాబు
- అత్యాచారాల కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పెట్టాలన్న కెటిఆర్





**హైదరాబాద్, నినాదం:**

సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియోల ప్రచారం చట్టాలకు విరుద్ధం అని అసెంబ్లీలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. కేటీఆర్ అడిగినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై విచారణ చేస్తామన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షలు చేస్తుందన్నారు.

▶▶ 2లో..

## టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

**25వేలమందికి పదోన్నతులు కల్పించాం**



**తెలంగాణ సాధనలో వారి పాత్ర కీలకం**

- ఒకటో తేదీన జీతాలు పడేలా చేస్తున్నాం
- పేదల చదువుతోనే తెలంగాణకు భాగ్యం
- సర్కారీ బడికి వెళ్లడం ఆత్మగౌరవంగా భావించాలి
- పాఠశాలలకు ఉచిత విద్యుత్..మౌళిక వసతుల కల్పన
- ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో భేటీలో సిఎం రేవంత్

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు.



**హైదరాబాద్,ఆగస్ట్2(నినాదం):**

02

ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 30 వేల మందిని బదిలీ చేశాం.

## వయనాడ్‌లో మృతుల సంఖ్య 300 దాటింది



కొనసాగుతున్న సహాయక చర్యలు

డ్రోన్ ద్వారా గల్లంతయినవారి కోసం గాలింపు

వివరాలు 2లో..

# కొలతకు ఎదురుచూపులు

## పెద్దపల్లి జిల్లాలో సర్వేయర్ల కొరత

**పరిష్కారం కాని భూవివాదాలు**

**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):**



"మంథని మండలం మైదుపల్లికి చెందిన ఏదుల సురేష్ తన భూమి కొలత కోసం 2023 మే 31న మీ సేవలో ధరఖాస్తు చేసుకుని చలానా ద్వారా రుసుము( ఫీజు) కూడా చెల్లించాడు. 14 నెలలవుతున్నా ఇప్పటికీ ఆ భూమి కొలతలు వేయలేదు. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని సురేష్ తెలిపాడు."

'పెద్దపల్లి మండలం చందపల్లికి చెందిన తోట లక్ష్మణ్ తన భూమికి కొలత కోసం 2023 డిసెంబర్ 25న రూ. 295 చలానా ద్వారా రుసుం చెల్లించి మీ సేవలో దరఖాస్తు చేశాడు. పలుమార్లు సర్వేయర్ ను కలిసినా ఏవో కారణాలు చూపి ఇప్పటి వరకు కొలతలు పూర్తి చేయలేదని లక్ష్మణ్ తెలిపారు.'

ఇలా సురేష్, లక్ష్మణ్ లు మాత్రమే కాదు..పెద్దపల్లి జిల్లాలో భూముల కొలతల కోసం వందలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారు.

▶▶ 2లో..

పెద్దపల్లి జిల్లాలో సర్వేయర్ల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు. భూముల కొలతల కోసం రుసుం చెల్లించి నెలల తరబడిగా ఎదురుచూస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలకు గానూ 10 మంది సర్వేయర్లున్నారు. వీరిలో ధర్మారం, మంథని సర్వేయర్లు సెలవులో ఉన్నారు. అలాగే అంతర్గాం, పాలకుర్తి, ఎలిగేడు, కమాన్పూర్ మండలాల్లో సర్వేయర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో భూముల కొలతలు జరగక రైతుల మధ్య భూ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. 'గెట్టు' పంచాయతీలు పరిష్కారానికి నోచుకోక రైతుల మధ్య గొడవలు అనివార్య మవుతున్నాయి.

## త్వరలో సమగ్ర క్రీడా పాలసీ

**క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు**

2లో..

**స్కిల్ వర్సిటీ వద్దే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం**

- బిసిసి ఆధ్వర్యంలో నిర్మించేలా భూ కేటాయింపులు
- ఉన్న స్టేడియాలను కూడా ఉపయోగించుకుంటాం
- నిఖత్ జరీన్, సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు
- బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం రూ. 361 కోట్లు కేటాయించాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

## హైటెక్స్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభం



హైదరాబాద్, నినాదం

2024 ఆగస్టు 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు హైటెక్స్‌లో జరుగనున్న ప్రదర్శన లో పారదర్శకత మరియు విశ్వసనీయతను కోరుకునే విభిన్న కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా కేవలం రెరా -నమోదిత ప్రాజెక్ట్‌లను మాత్రమే ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నారు. సిబిఆర్ఈ మరియు సీఆర్ఈ మ్యాట్రిక్స్‌తో కలిసి నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన నివేదికలను ఆవిష్కరించిన క్రెడాయ్ హైదరాబాద్.

▶▶ 2లో..

# జాబ్ క్యాలెండర్ విడుదల




**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ పక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి, 60 కొత్త పోస్టులతో మొత్తం 563 పోస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 3 లక్షల మంది హాజరుకాగా, పరీక్ష సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటించామన్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఒక లక్షా 45 వేల 368 మంది హాస్టల్ వేల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ కు 1 లక్షా 6 వేల 2 వందల 60 మంది హాజరుకాగా, విజయవంతగా నిర్వహించాం. 32 వేల 4 వందల 10 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేశాం. అదనంగా 13,500 ఉద్యోగ ఖాళీల భర్తీకి అనుమతులు ఇచ్చాం. 11 వేల 62 ఖాళీలతో టీచర్ రిక్రూట్ మెంట్ కోసం డీఎస్సీ ఎగ్జామ్ ప్రకటించాం. జులై 18న ప్రారంభమై ఆగస్టు 5న ముగియనున్నాయి. 465 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఖాళీల భర్తీకి, ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్ లో 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశాం. పరీక్షల ప్రిపరేషన్ కు తగినంత సమయం లేదని అభ్యర్థులు కోరడంతో ఆగస్టు నుంచి డిసెంబర్ కు గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశాం. పరీక్షా తేదీలు ఒకటే కాకుండా, పరీక్షల మధ్య ప్రిపరేషన్ కు సమయం ఉండేలా అన్ని నియామక బోర్డులు ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాయని భట్టి విక్రమార్క ప్రకటించారు. గత ప్రభుత్వం నిర్వహించిన నియామక పరీక్షల పేపర్లు లీకయ్యాయి, పేపర్ల అమ్మకంతో పరీక్షలు రద్దయ్యాయి. పేపర్ లీక్ కారణంగా 2023 మార్చి 17న తొలిసారి గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దయింది. అభ్యర్థుల బయో మెట్రిక్ తీసుకోని కారణంగా హైకోర్టులో రెండోసారి ఎగ్జామ్ రద్దు అయింది. ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి, కొత్త చైర్మన్ ను నియమించి వరుసగా పోస్టుల భర్తీని పూర్తి చేశాం. పాత నోటిఫికేషన్లను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసి, ఎగ్జామ్స్ సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తున్నామని' భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇకపోతే షెడ్యూల్ ప్రకారం..వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామకాల కోసం సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల... నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ట్రాన్స్‌కోలోని వివిధ ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్.. వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు చేపడతారు. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహిస్తారు. వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ విడుదల.. ఏప్రిల్‌లో పరీక్షలు చేపడతారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల .. ఏప్రిల్‌లో పరీక్షలు జరుగుతాయి. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ .. మేలో పరీక్షలు చేపడతారు. గ్రూప్`1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జులైలో నిర్వహించ నున్నారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు వచ్చే ఏడాది జూన్‌లో నోటిఫికేషన్..సెప్టెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది మేలో మరోసారి గ్రూపు2 నోటిఫికేషన్.. అక్టోబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జులైలో గ్రూప్`3 నోటిఫికేషన్ నవంబర్‌లో పరీక్షలు జరుపుతారు. సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జులైలో నోటిఫికేషన్.. నవంబర్‌లో పరీక్షలు చేపడతామని ప్రకటనలో వివరించారు.

## టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు మీ ఖాతాలో పడేలా చూసే బాధ్యత మాది. ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేద పిల్లలు, దళిత వర్గాల పిల్లలు చదువుకుని బాగు పడితేనే రాష్ట్రం బలపడుతుంది. ఢిల్లీలో మూడుసార్లు కేజ్రీవాల్ గెలిచింది బస్తీల్లో పాఠశాలలు మెరుగుపరచడం వల్లే. మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే మీరు పేదలకు చదువు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని... తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొలతకు ఎదురుచూపులు

**మొదటిపేజీ తరువాయి**

ఓవైపు సర్వేయర్ల కొరత, మరోవైపు నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది.

**వందల సంఖ్యలో దరఖాస్తులు**

జిల్లాలో 14 మండలాలు ఉండగా భూముల కొలతల కోసం రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులు వందల సంఖ్యలో ఉన్నాయి. నెలలు గడిచినా పరిష్కారానికి నోచుకోక దరఖాస్తుదారులు విసిగిపోతున్నారు. తమ సమస్యలు ఉన్నతాధికారులకు చెప్పుకున్నా తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నెన్నో సమస్యలు..**

జిల్లా వ్యాప్తంగా 212 రెవెన్యూ గ్రామాల పరిధిలో1,10,082 సర్వే నెంబర్లున్నాయి. ఏటేటా భూ క్రయ, విక్రయాలు పెరుగుతున్నాయి. మరో వైపు భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇదిలా ఉంటే కొందరు పట్టాదారులకు రికార్డుల్లో భూమి ఎక్కువ ఉంటే.. క్షేత్రస్థాయిలో తక్కువగా ఉంటోంది. మరికొందరికి భూమి తక్కువగా ఉంటే రికార్డుల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ఒకరి భూమిని మరొకరు కలుపుకున్నారనే వివాదాలున్నాయి. ఈ నేపథ్యంలో భూముల హద్దుల( గెట్టు) పంచాయతీలు అధికమవుతూ గొడవలు, ఘర్షణలకు దారితీస్తున్నాయి. జిల్లాలో సర్వేయర్ల కొరత వల్ల కొలతలు పూర్తికాక వివాదాల పరిష్కారం కావడం లేదు. అలాగే సర్వేయర్లు ఉన్న చోట కూడా కొలతల వ్యవహారం సవ్యంగా కొనసాగడం లేదు. మామూళ్లు ఇచ్చే వారి భూములు కొలిచేందుకే సర్వేయర్లు ఆసక్తి చూపుతున్నారని, మిగతా రైతులు ఎన్నిసార్లు కలిసినా స్పందన కరువవుతుందనే ఆరోపణలున్నాయి. ఇలా వివిధ కారణాలతో భూముల కొలతలు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఎందరో రైతులు కొలతల కోసం రుసుము చెల్లించి సర్వేయర్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.

**సర్వేయర్ల కొరత నిజమే**

**-శ్రీనివాస్,సర్వే,ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి**

జిల్లాలో సర్వేయర్ల కొరత వల్ల భూముల కొలతలకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. నాలుగు సర్వేయర్ల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇద్దరు సెలవులో ఉన్నారు. అలాగే సర్వేయర్లకు ప్రభుత్వ అవసరాలకు సంబంధించిన భూ సర్వే బాధ్యతలప్పగించడం వల్ల వారంతా అదే పనిలో ఉంటున్నారు. అలాగే సర్వే చేయలేని దరఖాస్తులను రిజెక్ట్ చేస్తున్నాం. ఆ విషయాన్ని రైతులు గ్రహించాలి.



## త్వరలో సమగ్ర క్రీడా పాలసీ



**హైదరాబాద్,ఆగస్ట్2(నినాదం):**

తెలంగాణలో సమగ్ర స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మాదక ద్రవ్యాలకు వారిని దూరం చేసేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. కందుకూరు మండల పరిధిలోని బేగరికంచలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పిల్లలను పుస్తకాలకు పరిమితం చేసి క్రీడలకు దూరం చేస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి స్పోర్ట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచన చేస్తూ వివిధ సందర్భాల్లో నేను ప్రస్తావించాను. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గచ్చిబౌలి స్టేడియంలో వివిధ రకాల క్రీడలు నిర్వహించాం. వివిధ కారణాల చేత గేమ్స్ నిర్లక్ష్యానికి గురయ్యాయి. పుల్లెల గోపీచంద్ అకాడమీకి ల్యాండ్ ఇచ్చాం. ఆ అకాడమీ నుంచి చాలా మంది క్రీడాకరులు తయారయ్యారు. ప్రయివేటు అకాడమీలు కాకుండా ప్రభుత్వం తరపున శిక్షణ ఇస్తే అద్భుతంగా రాణించడానికి అవకాశం ఉంటుంది.. అందుకే ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం రూ. 361 కోట్లు కేటాయించాం అని రేవంత్ రెడ్డి తెలిపారు ప్రపంచానికి తెలియజేసేందుకే నిఖత్ జరీన్‌కు, సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. ఇండ్లు కట్టుకునేందుకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 600 గజాల చొప్పున స్థలం కేటాయించాం అని సీఎం పేర్కొన్నారు. చదవు కంటే కూడా క్రీడల్లో రాణిస్తే తప్పకుండా ఉద్యోగ భద్రత ఉంటుంది. వచ్చే సమావేశాల్లో స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తాం అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి మండల కేంద్రంలో ఒక మినీ స్పోర్ట్స్ స్టేడియంను నిర్మిస్తాం. రాష్ట్రంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐతో మాట్లాడుతున్నాం.. ప్రాథమిక చర్యలు పూర్తయ్యాయి. బేగరికంచెలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియంను నిర్మించడానికి భూమి కేటాయిస్తాం. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ వారు ముందుకు వచ్చారు. ఈ స్పోర్ట్స్ విషయంలో నిధుల కేటాయింపుతో పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి, సరూర్ నగర్, ఎల్‌బీ స్టేడియంలు రాజకీయ కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ప్రపంచంలో మన పిల్లలు పతకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.నగరంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో ఈ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనిపై బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తిచేశామన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు తమ సలహాలు ఇవ్వాలని అన్నారు. వ్యసనాల నుంచి యువతను బయటకు తీసుకురావాలంటే క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. వచ్చే సమావేశాల్లో క్రీడలకు సంబంధించిన పాలసీ తీసుకొస్తామని.. దీనికి సంబంధించి ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

## హైటెక్స్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభం

భారతదేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్‌ల సర్వోన్నత సంస్థ , కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్ ), ఆగస్టు 2వ తేదీ నుండి 4 ఆగస్టు 2024 వరకు హైటెక్స్‌లో # క్రెడాయబిలిటీ నేపథ్య ప్రాపర్టీ షోల సిరీస్‌లో మొట్టమొదటి ప్రాపర్టీ షో ను నిర్వహించబోతుంది. ఈ ప్రదర్శన లో ప్రత్యేకంగా రెరా –నమోదిత ప్రాజెక్ట్‌లను క్రెడాయ్ సభ్య డెవలపర్‌ల నుండి ప్రదర్శిస్తుంది, తద్వారా కొనుగోలుదారులకు పారదర్శకత మరియు విశ్వసనీయతను నిర్ధారిస్తుంది. దీనిని ఐజిబిసి నేషనల్ వైస్ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి, క్రెడాయ్ నేషనల్ సెక్రటరీ జి రామ్ రెడ్డి, క్రెడాయ్ నేషనల్ ఇసి మెంబర్ సిహెచ్ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డి , ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎన్ జైదీప్ రెడ్డి, సెక్రటరీ బి . జగన్నాథరావు తో పాటు ఇతర క్రెడాయ్ నాయకులు, సభ్యులు, ఆర్థిక సంస్థల ప్రతినిధులు, ఐపిసి లు మరియు ఇతర విక్రేతలు పాల్గొన్నారు. నిన్న సాయంత్రం గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మరియు పరిశ్రమలు అండ్ ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు, గౌరవనీయులైన రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార & పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ, దాన కిషోర్ తో పాటు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా మరియు హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మరియు ఇతర ప్రముఖులు రియల్ ఎస్టేట్ పరిశ్రమకు చెందిన నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ 2050పై సీఎం తన విజన్‌ను అక్కడ పంచుకున్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోలో 200 మందికి పైగా ఎగ్జిబిటర్లు అందుబాటు ధరలలో ఉండే గృహాల నుండి అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఓపెన్ ప్లాట్లు, వాణిజ్య సముదాయాలు మొదలైన 800 కంటే ఎక్కువ ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తారు. కొన్ని ప్రముఖ ఆర్థిక సంస్థలు కూడా కాబోయే కొనుగోలుదారుల కోసం ఉత్తమమైన గృహ రుణాల పథకాలు అందిస్తూ ప్రాపర్టీ షోలో పాల్గొంటాయి. దీనిని అనుసరించి, తదుపరి రెండు ప్రాపర్టీ షోలు ఆగస్టు 9 నుండి 11 వరకు కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో మరియు ఆగస్టు 23 నుండి 25 వరకు నాగోల్ మెట్రో స్టేషన్‌లో జరుగుతాయి. “హైదరాబాద్ 6 మిలియన్ చదరపు అడుగుల లీజుకు తీసుకున్న ఆఫీసు స్థలాన్ని చేరుకోవటం తో పాటుగా 5 మిలియన్ చ.అ.ల ప్రాంగణం లీజుకు తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా వేయబడింది. ఐటి రంగం అధికారికంగా ఈ స్థలంలో 71% సొంతం చేసుకుంది, అద్దె తక్కువగా చ.అ.కు రూ.64. గా 2023లో వుంది, హైదరాబాద్‌లో ఒక సంవత్సరంలో అత్యధికంగా 9.9 మిలియన్ చ.అ.ల స్థలాన్ని లీజుకు తీసుకున్నారు మరియు 2024 క్యూ1లో స్థూల స్వీకరణ 3.5 మిలియన్ చ.అ.లకు చేరుకుంది. హైదరాబాద్ 11,480 కొత్త యూనిట్లను ప్రారంభించింది మరియు క్యూ 1 2024లో మొత్తం 37.01 ఎం ఎస్ చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ.29,473 కోట్ల విలువైన 18,253 యూనిట్ల విక్రయాన్ని నమోదు చేసింది. భారతదేశంలోని లగ్జరీ గృహాల కోసం డిమాండ్ పరంగా టాప్ 3 మార్కెట్‌లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది. 'బ్రాండ్ హైదరాబాద్'ను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన కార్యక్రమాల మద్దతుతో నివాస మరియు వాణిజ్య రియల్ ఎస్టేట్‌లో ఈ కదలిక నగరంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని నడపడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ ప్రాపర్టీ షో సముచితంగా సమయానుకూలంగా నిర్వహించబడుతుంది మరియు సరసమైన గృహాల నుండి అల్ట్రా-లగ్జరీ ప్రాజెక్ట్‌ల వరకు హౌసింగ్ ప్రాజెక్ట్‌లను నగరంలో అత్యంత విశ్వసనీయమైన ప్రాపర్టీలను ఒకే చోట అందజేస్తూ ప్రతి గృహ కొనుగోలుదారుకు మెరుగైన అవకాశాలను అందిస్తుంది. మేము సందర్శకులను ప్రాపర్టీ షోను సందర్శించడానికి మరియు నగరంలోని అత్యుత్తమ ప్రాపర్టీలను అన్వేషించడానికి స్వాగతం పలుకుతున్నాము . హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ రంగం గురించిన విశ్వసనీయమైన నివేదికను ప్రాపర్టీ షోలో మేము విడుదల చేస్తాము, గృహ కొనుగోలుదారులకు రియల్ ఎస్టేట్ రంగంపై లోతైన పరిజ్ఞానం పొందడంలో మరియు నగరంలో రియల్ ఎస్టేట్ భవిష్యత్తును అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడుతుంది. 'బ్రాండ్ హైదరాబాద్'ను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తాం..." అని అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024 హైదరాబాద్‌లో అత్యుత్తమ రియల్ ఎస్టేట్ ఈవెంట్‌గా నిలుస్తుంది, ఇది అసాధారణమైన ఆస్తులను కనుగొనడానికి గృహ కొనుగోలుదారులు మరియు రియల్ ఎస్టేట్ ప్రేమికులను ఆహ్వానిస్తుంది. ఈ ప్రత్యేకమైన ప్లాట్‌ఫారమ్ రియల్ ఎస్టేట్ పరిశ్రమలో క్రెడాయ్ హైదరాబాద్‌ను మార్గదర్శక శక్తిగా నిర్వచించే నాణ్యత మరియు ఆవిష్కరణలను నొక్కి చెబుతుంది.




## స్కూల్‌లో చిన్నారిపై లైంగిక దాడి

లైంగిక దాడి చేసిన బాలుడి వివరాలను స్కూల్ యాజమాన్యం రహస్యంగా ఎందుకు ఉంచుతుందని ప్రశ్నిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ కు చేరుకుని విచారణ చేస్తున్నారు. టీచర్లతో మాట్లాడారు. బాలుడి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సున్నితమైన అంశం కావటంతో.. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్కూల్ గేట్లను మూసివేశారు. చిన్నారిపై 9వ తరగతి విద్యార్థి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఉప్పల్ ప్రముఖ స్కూల్ లో కలకలం రేపింది. రెండో తరగతి చిన్నారిపై 9 తరగతి విద్యార్థి అసభ్యంగా ప్రవర్తించాడు. చిన్నారితో వికృతి చేష్టలకు పాల్పడ్డాడు. దీంతో చిన్నారి తమ తల్లిదండ్రలతో విషయం చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని ఆందోళన చేపట్టారు. స్కూల్ యాజమాన్యం స్పందించాలని ధర్నా చేశారు. దీంతో స్కూల్ మేనేజ్మెంట్ స్పందించి 9వ తరగతి విద్యార్థికి టీసీ ఇచ్చి పంపించారు. స్కూల్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## తెలుగువర్సిటీకి సురవరం పేరు

ఈ ఆలోచన చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కూనంనేని చెప్పారు. సురవరం ప్రతాప రెడ్డి పేరు అందరూ ఆమోదించాలని సభలోని సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు. తన బహువిధ రచనా పక్రియల ద్వారా, నిద్రావస్థలో ఉన్న తెలుగు జాతిని జాగృతం చేసిన వైతాళికుల్లో సురవరం ప్రతాపరెడ్డి ఎన్నదగినవారు. 1896 మే 28న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌తాలూకా బోరువెల్లి గ్రామంలో జన్మించిన ఆయన.. గోల్కొండ పత్రిక సంపాదకులుగా, సమాజసేవకుడిగా, బహుగ్రంథకర్తగా, భాషా పరిశోధనల ద్వారా ఆంధ్రుల సంస్కృతిని పరివ్యాపితం చేసిన ప్రయోక్తగా తెలుగుజాతికి చిరపరిచితులు. కానీ, అనేక కారణాల వల్ల ఆయనకు నిజంగా రావాల్సినంత ఖ్యాతి దక్కలేదేమో అనిపిస్తుంది. అందుకు, స్వతస్సిద్ధమైన ఆయన స్వభావం కూడా కొంతవరకు కారణమై ఉండొచ్చు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన ప్రచారం కోసం అర్రులు చాచింది ఎప్పుడూ లేదు. సాధికారికంగా ఆయన చెప్పే ప్రతి అంశంలోనూ నిశిత పరిశీలనా , పరిశోధనా దృష్టి, లోతైన విషయ పరిపక్వత వాటన్నింటికీ మించిన మానవీయత`నిజాయతీ తొణికిసలాడుతుంటాయి. ప్రచార కండూతి ఏ కోశానా కనిపించదు. కారణం ఏదైనా, సురవరం ప్రతాపరెడ్డికి అర్థవమైన హేతుబద్ధమైన స్థానం కల్పించక పోవడం వల్ల ఆయన నష్టపోయినదానికన్నా తెలుగు జాతి నష్టపోయిందే ఎక్కువ. రాజకీయ, సాహిత్య, సంగీతాదిరంగాల్లో తెలుగునాట లబ్ధప్రతిష్ఠులైన 75 మంది నాటి ప్రముఖుల పేర్లను ఆంధ్ర సచిత్ర వార పత్రికల్లో ధారావాహికంగా ప్రచురించారు. అందులో సురవరం ప్రతాపరెడ్డి వంటి బహుముఖ ప్రజ్ఞాశాలికి చోటుదక్కకపోవడం విచిత్రం.

## నీట్‌లో విస్తృతస్థాయి లోపాలు జరగలేదు

న్యూఢల్లీ:

నీట్ యూజీ 2024 పరీక్ష ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల కీలక తీర్పునిచ్చిన ధర్మాసనం.. అందుకుగల కారణాలను వివరిస్తూ శుక్రవారం మళ్లీ తీర్పు వెలువరించింది. ఈసందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను ధర్మాసనం ఎత్తిచూపింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని సూచించింది. నీట్ పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు చోటుచేసుకోలేదు. పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృత స్థాయిలో లీక్ జరగలేదు. ప్రశ్నపత్రం లీకేజీ రa◌ార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నా వరకే పరిమితమైంది. దానిపై దర్యాప్తు జరుగుతోంది. అందుకే మేం పరీక్షను రద్దు చేయాలనుకోలేదు. అయితే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. విద్యార్థుల భవితకు సంబంధించిన అంశంలో ఇలాంటివి చోటుచేసుకోవడం సరికాదు. ఈ సమస్యను కేంద్రం ఈ ఏడాదే పరిష్కరించాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీయేదేనని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా ఎన్టీయే పనితీరు, పరీక్షల్లో సంస్కరణల కోసం నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీకి సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్యానెల్‌ను మరింత విస్తరించాలని పేర్కొంది. పరీక్షా విధానంలో లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలపై కమిటీ సెప్టెంబరు 30లోగా తమ నివేదికను అందజేయాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక సంస్థల సాయం తీసుకోవాలని సూచించింది. ఈ నివేదిక అందిన తర్వాత అందులోని అంశాలను అమలుచేసే అంశంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రం, విద్యాశాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది నీట్ ప్రవేశపరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. దీంతో పేపర్ లీకేజీ, ఇతర అక్రమాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం నీట్ యూజీ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని తీర్పు వెలువరించింది. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడిరది.

## వయనాడ్‌లో మృతుల సంఖ్య 300 దాటింది..

తిరువనంతపురం:

వయనాడ్‌లో కొండచరియలు సృష్టించిన విషాదం ఎన్నో కుటుంబాల్లో తీరనివేదన మిగిల్చింది. మృతుల సంఖ్య 300 దాటినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిరచాయి. దాదాపు 300 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని కేరళ ప్రభుత్వం వెల్లడిరచింది. కూలిపోయిన భవనాలు, శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ప్రాణాలతో బయటపడినవారి కోసం సహాయక చర్యలను ఉద్ధృతం చేశారు. మృత్యుంజయులను గుర్తించేందుకు డ్రోన్ ఆధారిత రాడార్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. భారత సైన్యం, నావికాదళం, ఎన్డీఆర్ఎఫ్, తీర రక్షక దళం.. ప్రభావిత ప్రాంతాల్లో కలిసికట్టుగా గాలింపుచర్యల్లో పాల్గొన్నాయి. ఒక్కో బృందంలో ముగ్గురు స్థానికులు, ఒక అటవీశాఖ ఉద్యోగి భాగం అయ్యారు. వయనాడ్‌లో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని ఆరు జోన్లుగా విభజించి, 40 బృందాలు గాలింపుచర్యలు చేపడుతున్నాయి.

## సోషల్ మీడియాలో మార్ఫింగ్‌లపై కఠిన చర్యలు

కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలు తెలంగాణ ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా ఉండే విచారణ చేస్తున్నామన్నారు. కొత్త చట్టాలపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేయబోతున్నామని తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రానికి చట్టాలపై ఆ అభిప్రాయాలు తెలిపాయని వెల్లడిరచారు. సైబర్ క్రైమ్‌అరాచకాలను అరికట్టేందుకు కొత్త చట్టాలను తేవడానికి వెనుకాడబోమన్నారు. సైబర్ క్రైమ్ అరాచకాలు తారాస్థాయికి పోయాయని అన్నారు. సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియోల ప్రచారం చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కేటీఆర్ అడిగినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై విచారణ చేస్తామన్నారు. సభా ప్రాంగణంలో సభను అప్రతిష్టపాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అసెంబ్లీ విషయంలో మంత్రి సీతక్కపై మార్ఫింగ్ వీడియోలు ప్రచారం జరిగాయని మండిపడ్డారు. మంత్రి సీతక్క మార్ఫింగ్ వీడియోలపై చర్యలు తీసుకోవాలా వద్దా అనేది ప్రతిపక్షం చెప్పాలన్నారు. అనంతరం సీతక్క వీడియో మార్ఫింగ్ అంశంపై సభలో చర్చ కొనసాగింది. సోషల్ మీడియా పై మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో మాట్లాడుతూ.. సభలో ఏదో ఓ వీడియో తీసుకుని ఇష్టారాజ్యంగా పోస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్,అసెంబ్లీ లో ఫోటోలు తీయడం నేరమన్నారు. సీరియస్ యాక్షన్ ఉంటుందని తెలిపారు. ఫోటోలు తీశారు అనే ఆరోపణ మీదనే ఓ ఎంపీ నీ సస్పెండ్ చేశారు. ఇక శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీతక్క మీద తప్పుడు ట్రోలింగ్ చేస్తే చర్యలు తీసుకోవద్దా అని ప్రశ్నించారు. కేటీఆర్ స్పందిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సివిల్ కోర్టుల సవరణ బిల్లుకు మద్దతిస్తున్నామని, స్వాగతిస్తున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగంలోనే న్యాయ వ్యవస్థకు బలమైన పునాదులు వేశారు. రాజకీయ వైరుధ్యాలు ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థను పరిరక్షించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలి. అత్యాచారాలు, సైబర్ నేరాల బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే ప్రతి జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులను వెంటనే శిక్షించాలని కోరారు.

నినాదం

## సంపాదకీయం

# విపత్తు నిర్వహణకు పటిష్ట వ్యవస్థ అవసరం !

వయనాడ్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 300మందికపైగగా మృత్యువాత పడ్డట్లు, మరో 300కు పైగా గల్లంతు అయినట్లు వార్తలు వస్తున్నాయి. నిజంగా ఇదో జాతీయ విపత్తు. దేశం యావత్తూ మృతుల కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. జాతీయ విపత్తులు సంభవించి నప్పుడు తోణ సాయంతో పాటు పునరావాసం కూడా ముఖ్యం. సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉండి వారు తిరిగి జీవనం సాగించేలా చూడాలి. ఇది జాతి బాధ్యతగా గుర్తించాలి. విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఏపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వరమే సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక సుశిక్షిత సిబ్బంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. అలాగే దీనికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు కూడా జరగాలి. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచనలు చేసి ఆచరణకు సిద్దపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసర మని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా ప్రకటిత పటిష్ట వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్ట పరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించ వచ్చు. అలాగే వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు. అలాగే పునరావాసం, సహాయం కూడా విపత్తుల్లో భాగం కావాల్సి ఉంది.

# ధరణి పేరుతో నాటి ప్రభుత్వం దగా

**గుంట భూమి కూడా అమ్ముకోలేని దుస్థితి**

**ప్రైవేట్ కంపెనీకి ధరణి అప్పగించడంతో సమస్యలు**

**విదేశీ కంపెనీ చేతిలో తెలంగాణ భూముల వివరాలు**

**బిఆర్ఎస్ నిర్వాకంతో రైతులకు శాపంగా మారింది**

**ధరణిని భూమాతగా మార్చడంపై పొంగులేటి వివరణ**

**గతంలో అనేక సమస్యలు వచ్చాయన్న సీతక్క**

**అందరితో చర్చించే ధరణిని తెచ్చామన్న పల్లా**

హైదరాబాద్:

ధరణి స్థానంలో భూమాతను తీసుకుని వస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కేబినేట్ ఆమోదంతో దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ధరణితో గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిరదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో పొంగులేటి ధరణి పై మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వాసంలో ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం ధరణినీ ఐఎల్ ఎఫ్ కంపనీకి అప్పగించారని మండిపడ్డారు. కంపనీ కొన్ని కారణాలతో.. సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగపూర్ కంపనీకి కేసీఆర్ తెలంగాణ భూములు తాకట్టు పెట్టారు అని మండిపడ్డారు. డిఫాల్ట్ కంపనీ కి ధరణి పోర్టల్ అప్పగించారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన నిర్వాకం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఇద్దరు వ్యక్తులు కూర్చొని చేసిన చట్టం ధరణి అన్నారు. ఆల్ ఇన్ వన్ గా చెప్పుకున్న పెద్దాయన చేసిన నిర్వాకం ఇది అని తెలిపారు. ధరణి పేరుతో దగా చేశారన్నది నిజం అని అన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రం.. ధృతరాష్ట్ర కౌగిలో ఇరుక్కుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండ నాలుక కి మందు వేస్తే ఉన్న నాలిక పోయినట్టుగా ధరణి ఉందని అన్నారు. 1973లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తీసుకొచ్చి పేదలకు భూములు పంపిణీ చేసిందన్నారు. వైఎస్ హయాంలో బీడు భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. ప్రజలకు మేలు చేసిన వారి పేర్లను ప్రస్తావించడం తగదన్నారు. భూసంస్కరణలతో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని చాలా మంది చెప్పారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లోపభూయిష్టంగా ఉంది. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అనేక అంశాలు భూ సంస్కరణలతో ముడిపడి ఉన్నాయి. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా భూసంస్కరణలు చేపట్టారన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిచిన భూదాన ఉద్యమం ఇక్కడే పుట్టిందన్నారు. ధరణీ చట్టం మూడు తలలతో మొదలై.. 33 తలలతో అవతరించిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సమయంలో ఎక్కడికి వెళ్లినా ధరణీ సమస్యల గురించే ప్రజలు ఆయనకు వివరించారన్నారు. ధరణీని బంగాళఖాతంలో వేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేసారు. ధరణీతో సామాన్యులు అవస్థలు పడ్డారని పొంగులేటి తెలిపారు. ధరణీ వచ్చిన తరువాత ప్రతీ గ్రామంలో సమస్యలే ఉన్నాయన్నారు. అప్పటి సర్కార్ పెద్దలు ధరణీ పేరుతో ప్రజలకు దగా చేశారన్నది ముమ్మాటికి నిజమన్నారు. ధరణీ సమస్యలతో రైతులు రోడ్డున పడ్డారు. చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని గుర్తు చేసారు. సాదా బైనామాలకు నోటిఫికేషన్ ఇచ్చి ధరణీలో ఆ కాలమే పెట్టలేదని మండిపడ్డారు. 18 లక్షల ఎకరాల భూమిని పక్కకు పెట్టారని అలా ఎందుకు చేయాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. అధికారంలో రాగానే ధరణి సమస్యలపై అధ్యయనం కోసం కమిటీనీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇటీవల కొన్ని సిఫారసులు చేసింది. ఆ సిఫారసుల మేరకు.. ధరణి పోర్టల్ భూమాతగా మార్చి.. సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమయంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... భూ రికార్డుల కోసం తీసుకు వచ్చిన ధరణి సాఫ్ట్ వేర్ తో అసైన్డ్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుందని ఆరోపించారు. ధరణిలో జరిగిన తప్పుల కారణంగా అధికారులపై దాడులు జరిగాయన్నారు. రైతులు ధరణి అంటేనే భయపడుతున్నారని ఆమె అన్నారు. గ్రామాల్లోకి వెళ్తే ధరణి ఎప్పుడు మార్చుతారని రైతులు అడుగుతున్నారని సీతక్క చెప్పారు. ధరణితో మళ్లీ కొందరి చేతుల్లోకే భూమి వెళ్తోందన్నారు. ధరణి పేరుతో పేద రైతుల భూములు గుంజుకొని, వారికి అన్యాయం చేశారని మంత్రి సీతక్క అన్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు తూట్లు పొడుస్తున్నారని ఆమె అన్నారు. ధరణి ధరణిని రద్దు చేసి, దానిలోని మంచి విషయాలు ఉంటే స్వీకరిస్తామని అన్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ తో బీఅర్ఎస్ నేతలు వేల కోట్ల ఎకరాలు కబ్జా చేశారని వార్తలు వచ్చాయన్నారు. ఆ నేతలు ఎవరు? కాజేసిన భూమి ఏది? అనేది కాంగ్రెస్ బహిర్గతం చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. మరి కాకి లెక్కలు చెప్తున్నారని ఆయన మండిపడ్డారు. భూములు ఎవరు కాజేశారనేది వెల్లడిరచాలని మహేశ్వర్ రెడ్డి కోరారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలు రికవరీ చేశారని ఆయన అన్నారు. గతంలో ఇది 2 లక్షల కోట్ల కుంభకోణం అంటూ ఆరోపణలు చేసారని మహేశ్వర్ రెడ్డి వెల్లడిరచారు. ఈ పోర్టల్ ను గత ప్రభుత్వం విదేశీ కంపెనీకి అప్పగిస్తే.. ఈ ప్రభుత్వం ఎందుకు విచారణ చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూములు తగ్గాయని అంటున్నారని, బీఆర్ఎస్ భూభకాసురులు కాజేశారా? ధరణి పోర్టల్ నిర్వహణను ఎవరికి ఇచ్చే ఆలోచన ఉంది..ధరణి పోర్టల్ పై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపిస్తారా ? జరిపిస్తే ఎప్పటిలోగా జరిపిస్తారు? అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నలు సంధించారు. హైదరాబాద్ లో వక్ఫ్ బోర్డ్ భూములు వేల ఎకరాలు కబ్జాకు గురైందని అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ పేరును నాలుగు గోడల మధ్య పెట్టలేదని.. అనేక రివ్యూలు చేసి అందరి సమక్షంలో నిర్ణయించిన పేరే ధరణి అని తెలిపారు. రెవెన్యూ చట్టాలను మార్చేందుకు నిర్వహించిన పలు సమావేశాల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాటి సీఎం కేసీఆర్‌తో ఉన్నారు. దురదృష్టం ఏంటంటే ప్రభుత్వంలో ఇప్పుడు ఆయనకు మంత్రిగా అవకాశం వచ్చింది. మిగతా మంత్రులు తిట్టినట్టే పొంగులేటి కూడా కొన్ని అనరాని మాటలు అన్నారు. కేసీఆర్ పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఎందుకంటే అవకాశం వచ్చినప్పుడు ఒదిగి ఉంటే మంచిది. కేసీఆర్ పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండిస్తున్నానని పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ధరణి పేరు బాగాలేదని భూమత అని పెట్టుకుంటున్నారు. 2017లో ఎల్ఆర్‌యూపీ(ల్యాండ్ రికార్ట్స్ అప్‌డేషన్



ప్రోగ్రామ్స్) తీసుకున్నాం. 584 మండలాల్లో 10828 గ్రామాల్లో 15700 బృందాలు భూరికార్డులను పరిశీలించాయి. ఇందుకోసం 10809 రెవెన్యూ ఉద్యోగులు 24 వేల వీఆర్ఏలు, 535 సర్వేయర్లు కలిసి గ్రామాల్లో రికార్డులు పరిశీలించి సమాచారం తీసుకున్న తర్వాతనే పార్ట్`ఏ, పార్ట్`బీ అని పెట్టారు. పార్ట్`ఏలో వివాదాల్లేని 90 శాతం భూములు రికార్డు అయ్యాయి. 2017లో 100 రోజుల్లో ఈ పని చేశారు. వారికి బోనస్‌గా వేతనం ఇవ్వడం జరిగింది. ఇలాంటి చారిత్రక నిర్ణయం ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకోలేదని పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. 60 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని సర్వేలో తేలింది. దాంట్లో 142 లక్షల ఎకరాలు పార్ట్ ఏలో నిక్షిప్తమైంది. 18 లక్షల ఎరాల భూమి రకరకాల కారణాల చేత పార్ట్`బీలో పెట్టారు. పార్ట్`బీలో మూడు రకాల సమస్యలు వచ్చాయి. అన్నదమ్ముళ్ల మధ్య పంచాయతీ, గెట్టు పంచాయితీ, కోర్టు కేసులు ఉండొచ్చు. రెండోది రెవెన్యూ సమస్యల వల్ల, మూడోది ఐటీ పోర్టల్‌లో కొన్ని సమస్యలు వచ్చాయి. ఈ సమస్యల కారణంగా 18 లక్షలు పార్ట్`బీలో పెట్టారు. ఆ ధరణి బాగాలేకపోతే మీరు ఎందుకు వినియోగిస్తున్నారు. పేరు మాత్రమే మార్చుతున్నారు. 82 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించి గ్రామ కంఠాలు, ఫారెస్టు, ఇతర ఇన్‌స్టిట్యూషన్‌లదిగా నిర్ధారించబడిరది. ప్రభుత్వ భూమి అని నిర్ధారించబడిన భూమిని ప్రొహిబిటెడ్ ల్యాండ్‌లో పెట్టారు అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

# అగ్రికల్చర్ వర్సిటీలో హైకోర్టు వద్దు

## మరోచోట స్థలం కేటాయించాలి అసెంబ్లీలో కెటిఆర్ డిమాండ్


హైదరాబాద్:

రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.. కానీ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయం స్థలంలో కాకుండా మరో చోట కట్టాలని కోరుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. ఇందుకోసం మరోచోట స్థలం కేటాయించాలన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించొద్దని యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేశారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనల తో ఫీల్డ్ ఎక్సపరిమెంట్ పరిశోధనలు జరగాలి. ఆ పరిశోధనలకు భూమి అవసరం. రాష్ట్ర రైతంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలి. కాబట్టి వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటి భూములను తీసుకోవద్దని కోరుతున్నట్లు వెల్లడిరచారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100 ఎకరాలు తీసుకుంటామన్న ఆలోచన విరమించుకోవాలి. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర చట్టాల విషయంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు సీఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకోస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రతిపక్షాలు నిరసనలు చేయడం పరిపాటి. కాబట్టి మీరు సవరణలు తీసుకోస్తారో లేదో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించరో తెలియడం లేదు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయమని ఒత్తిళ్లు వస్తున్నాయి. అనధికారిక ఒత్తిడి, బలప్రయోగం చేయడం సరికాదు. దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చట్టాలను దుర్వినియోగం చేసే పరిస్థితి రాకూడదన్నారు కేటీఆర్.

# స్వాతంత్ర్య పోరాట యోధుడు..

## జాతీయ పతాక రూపకర్త పింగళి

విజయవాడ:




జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య.. మహాత్మాగాంధీ సమకాలికుల్లో ఒకరు..పింగళి 1876,ఆగస్టు 2న కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో జన్మించారు.పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధుడే గాకుండా ...మన జాతీయ పతాక రూపకర్త. మన త్రివర్ణ పతాకం గాంధిజీ ప్రోద్భలంతో పుట్టింది మన తెలుగు నేలమీదే. కాషాయ రంగు హిందువులకు చిహ్నమని, ఆకుపచ్చ ముస్లిములకు అని పేర్కొనడముతో ఇతర మతాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ గాంధీజీ సూచనలపై ఆకుపచ్చ, కాషాయ రంగులతో పాటు తెలుపును కూడా చేర్చి త్రివర్ణపతాకాన్నిపింగళి రూపొందించాడు. మధ్యలో ఉండే రాట్నము గ్రామీణ జీవితాన్ని రైతు కార్మికత్వాన్ని స్ఫురింపచేస్తుందని అయన భావన. మన ఆశయాలకు భారతదేశంఅవలంబించే సత్యం, అహింసలకు చిహ్నమే మన త్రివర్ణ పతాకం. అప్పట్లో ఈ జెండాను పింగళి కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్యోద్యమములో రూపొందించాడు 1947 జులై 22 న భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి తీర్మానం చేస్తూ త్రివర్ణ పతాకములోని రాట్నము స్థానములో మన పూర్వ సంస్కృతికి చిహ్నమైన సారనాథ్ స్తూపంలోని ఆశోకుని ధర్మచక్రాన్ని చేర్చారు ఈ మార్పు తప్పితే పింగళి రూపొందించిన జెండాకు మన జాతీయ జెండాకు తేడా ఏమి లేదు.ఆ విధముగా మన జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య గారు మన చరిత్రలో స్థానము సంపాదించుకున్నారు.1963 జులై 4 న కన్ను ముశారు అయన చివరి కోరిక అయన మృత దేహంపై జాతీయ జెండాను కప్పి శ్మశాన వాటికలో దగ్గర్లో ఉన్న రావి చెట్టుకు ఆ జెండా కట్టవలసినది కోరాడు. హైదరాబాదులో ట్యాంక్ బండ్ మీద ప్రభుత్వమూ అయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించి అయన దర్శన భాగ్యము ప్రజలకు కలుగజేశారు. జాతీయ పతాకం ఎగురుతున్నంత కాలం గుర్తుంచు కోవలసిన మహనీయుడు పింగళి వెంకయ్య అనడంలో సందేహం లేదు.

# వయనాడ్ బాధితులకు చిత్రపరిశ్రమ అండ

## భారీగా విరాళాలు ప్రకటిస్తున్న నటులు

చెన్నై:

వయనాడ్ విషాదంతో యావత్ దేశం వణికిపోతోంది. కేరళలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటంతో 300 మందికి పైగా మరణించారు. మరో 200 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విపత్తుపై ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు లక్షల రూపాయలు విరాళంగా అందజేసి బాధితులకు సహాయం చేస్తున్నారు. వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు.. పలువురు ముందుకు వస్తున్నారు. ప్రముఖ తమిళ సినీ నటుడు సూర్య కుటుంబం వయనాడ్ బాధితుల సహాయార్థం రూ. 50 లక్షల రూపాయలను విరాళంగా అందించింది. అలాగే సూర్య భార్య జ్యోతికతో పాటు సూర్య సోదరుడు కార్తీ చేతులు కలిపారు. సూర్య, జ్యోతిక, కార్తీలను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ మొత్తాన్ని సూర్య కుటుంబం సీఎం సహాయ నిధికి అందించింది. స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వయనాడ్ బాధితుల సహాయార్థం కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.10 లక్షల విరాళం అందించి ఉదారతను చాటుకుంది. అలాగే కోలీవుడ్ స్టార్ నటుడు విక్రమ్ కూడా 20 లక్షల రూపాయలు అందించారు. ప్రముఖ మలయాళ సినీ నటుడు మమ్ముట్టి కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 లక్షల రూపాయల విరాళం అందించారు. మమ్ముట్టి తనయుడు దుల్కర్ సల్మాన్ 15 లక్షల రూపాయలు ఇచ్చాడు. మమ్ముట్టి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూడా సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ట్రస్ట్ ముందుకొచ్చింది. బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, బట్టలు తదితరాలను కూడా అందజేస్తున్నారు. రూ. 25 లక్షల రూపాయలు ఇస్తానని మాలీవుడ్‌కు చెందిన ఫహద్ ఫాసిల్, అతని భార్య నజ్రియా నజీమ్ ప్రకటించారు. ఈ విపత్తులో ఇప్పటికే వేలాది మందిని రక్షించారు. మరికొంత మంది సినీ ప్రముఖులు కూడా వయినాడ్ బాధితులను ఆదుకుందుకు ముందుకు వస్తున్నారు. ఆదానీ లాంటి వారు ఇప్పటికే తమవంతు సాయం ప్రకటించారు.






## పీఆర్సీ పెంపు హర్షణీయం

**- సాంస్కృతిక సారధి కళాకారుల బృందం - రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం**

**కొడంగల్ ఆగష్టు 2 నినాదం న్యూస్**

సాంస్కృతిక సారధి కళాకారులకు పిఆర్సీ పెంచడం పట్ల కొడంగల్ అంబెడ్కర్ కూడలిలో సాంస్కృతిక సారథి వికారాబాద్ బృందం కళాకారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి జూపల్లి కృష్ణారావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు,రేవంత్ రెడ్డి పాలనపై పాటల రూపంలో కొనియాడారు. తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించిన 583 మందికి గత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిఆర్సీ పెంచిందని, పిఆర్సీ పెంచడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారుల బృందం నాయకుడు దండెం వెంకట్రాములు, కడమంచి శ్రీనివాసులు, ఎం.సంజీవ్, జి.భిక్షపతి, వి.అర్చన, డి.సంధ్య, టి.సైదమ్మ, అనుభాయి, సిహెచ్. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌కు ఘన సన్మానం



**కొడంగల్ ఆగష్టు 2 నినాదం న్యూస్**

యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులైన ఎం. కృష్ణంరాజును శుక్రవారం కొడంగల్ పట్టణంలోని కృష్ణంరాజు ఇంటిలో ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శాలువా, పూలదండలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్ఎం. గౌసన్, ఎండీ.జాకీర్, షేక్ సబెర్, సయ్యద్ వాహేద్, సయ్యద్ ఖాలీద్, ఎండీ. రహీం, ఎమ్ డీ. ఇర్ఫాన్,ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 2:నినాదం న్యూస్**

జవహర్ నగర్ ప్రజలు భూగర్భ డ్రైనేజీలు లేక అవస్థలు పడేవారని, కాలనీలు ఏర్పడి ఏళ్ళు గుడుస్తున్న ప్రగతికి నోచుకోలేదని, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మేయర్ శాంతి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 4.5లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ రోడ్లపై మురుగు పారుతుంటే దోమలు, ఈగలతో ప్రజలు రోగాలబారిన పడేవారని, భూగర్భ డ్రైనేజీతో ఎలాంటి అవస్థలు ఉండవని ఇకపై కార్పొరేషన్ లో మురుగునీరు రోడ్ల పారదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ శారదమనోధర్ రెడ్డి , నాయకులు అశోక్, రాజు, షాగంటి వెంకటేష్ , శ్రీనివాస్, సాయికుమార్, కనకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేనిదే అంబేద్కర్ కూడలిలో కార్యక్రమాలు చేయరాదు

**- ఎస్ హెచ్ ఓ జి.శివరాములు గౌడ్**

**కోడంగల్ ఆగష్టు 2 నినాదం న్యూస్**



అంబేద్కర్ కూడలిలో ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్న ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ)జి.శివరాములు గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.నిబంధనలు పాటించకుండా కార్యక్రమాలు చేయడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ఇలా ఎవరైనా సరే అంబేద్కర్ కూడలిలో మహానుభావుల జన్మదిన వేడుకలు,పాలాభిషేకాలు,నిరసనలు తెలపడం వంటి కార్యక్రమాలు చేపట్టినపుడు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనుమతి తీసుకోవడం వల్ల ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అందరికీ సహకరిస్తామని తెలిపారు.

## కొల్చారం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

**కొల్చారం ఆగస్ట్ 2( నినాదం న్యూస్)**



కొల్చారం మండల అభివృద్ధి దేయంగా మండలాన్ని అని రంగాల్లో ముందు తీసుకుపోవడానికి కంకణ బద్దులై ముందుకు నడిపిస్తున్న మా అన్న మా ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ద్వారా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 76 లక్షలు వివిధ పనులకు నిధులు మంజూరు చేయించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే మధున్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుముల సుహాసినీ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరి ముఖ్యంగా గడిచిన ఆరు నెలల కాలంలో గతంలో 80 లక్షల రూపాయల సిసి రోడ్లు, ఇప్పుడు 76 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు కృషి చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## పలు రైతుల పంటలను పరిశీలించిన ఏడిఏ

**ఆళ్లపల్లి ఆగస్టు 2 నినాదం న్యూస్**

మండల వ్యాప్తంగా పామాయిల్, మొక్కజొన్న పలు రైతుల పంటలను పరిశీలించి ఫెర్టిలైజర్ షాపులను సందర్శించిన మణుగూరు ఏడిఏ తాతారావు. ఈ కార్యక్రమంలో ఏఈవో వంశీ, మర్కోడు కస్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలి

- అంగన్వాడీలు సమర్ధవంతంగా నిర్వహణకు చర్యలు
- గృహ జ్యోతి పథకం సమర్ధవంతంగా అమలుకు అధికారులకు పలు సూచనలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి ఆగస్టు 2(నినాదం న్యూస్ )**

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపుకు అంగన్వాడి సెంటర్లు సమర్ధవంతంగా నిర్వహణకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు, గృహ జ్యోతి లబ్ధిదారుల గురించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో నిర్వహిస్తున్నారని, నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతనం పచ్చదనం పరిశుభ్రత పాటించి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పరిచేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలో గృహ జ్యోతి పథకం అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు కేంద్రంలోని బియ్యం పప్పు నూనె, పాలు, కోడి గుడ్ల నాణ్యతను అంగన్వాడీ ఆయాలను టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, చిన్నారుల హాజరు తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ సిలబస్ అమలు తీరును పర్యవేక్షించిన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు ఉండే విధంగా పౌష్టికాహారం అందించాలని చెప్పారు. చిన్నారుల రోజువారీ హాజరు, లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీకి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యాప్లో నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్రాలకు సరఫరా అయ్యే నిత్యావసర సరుకుల నాణ్యతను పర్యవేక్షించాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ, రవితేజ అంగన్వాడీ టీచర్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు అందరు డ్రై డే పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలులో భాగంగా, ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం గాంధారి పల్లి గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహి ంచిన ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం గ్రామ పరిసరాలను పాఠశాలను అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లే చర్య దోమల వృద్ధి ప్రాంతాలను తొలగించి నియంత్రించడానికి డెంగ్యూ వ్యాప్తిని నిరోధించడానికి సురక్షితమైన పారిశుద్ధ్య పద్ధతులను ప్రోత్సహించడం, కొనసాగించడం తద్వారా పారిశుధ్యం ప్రాముఖ్యతను తెలియజేస్తూ 'శుక్రవారం డ్రై డే'పై జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహిస్తుందని చెప్పారు. అంతేకాకుండా నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులతో పాటు జిపి, మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రచారంపై అవగాహన కల్పించా మన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించిన ఫ్రైడే- డ్రై డే కార్యకలాపంలో ప్రజలు భాగస్వామ్యం వహించారని చెప్పారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని



అధికారులకు ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. జిల్లాలోని ప్రజలు నీరు నిలిచి ఉండే కుండలు లేదా పాత్రలను ఖాళీ చేసి శుభ్రం చేయడానికి భాగస్వామ్య వహించారని వారు నీటి ట్యాంకులు, నీరు పేరుకుపోయిన ఇతర పరిసర ప్రాంతాలను కూడా శుభ్రపరుస్తున్నారన్నారు. శుక్రవారం డ్రై డే వ్యాధులను నియంత్రించడానికి మరియు వెక్టర్ వ్యాధులను తొలగించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డ్రై-డే యొక్క లక్ష్యం గురించి వివరిస్తూ, ప్రతి శుక్రవారం ఇంటి స్థాయిలో మూడు గంటల పాటు పాత్రలు, పాత్రలు, నీటి ట్యాంకులు ఖాళీ మరియు డ్రైనేజీ, కాలువలలో చమురు బాల్స్ వదలడం, నీటి వనరులను శుభ్రపరచడం ద్వారా ప్రజలను ప్రేరేపించడం ద్వారా దోమల పెంపకం డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించడం. జరుగుతుందన్నారు. ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమించాలంటూ వేధింపులు..

## మనస్థాపంతో బాలిక ఆత్మహత్య

- శ్రీరామ్ నగర్ కాలనీలో ఇంట్లో ఉరేసుకుని మైనర్ బాలిక మృతి
- వేధింపులే కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతురాలి తల్లి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన కుషాయిగూడ ఏసీపీ మహేశ్, జవహర్ నగర్ ఎస్‌హెచ్‌ఓ నాగరాజు
- నిందితుడిపై ఎస్సీ, ఎస్టీతో పాటు పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 2:నినాదం న్యూస్**



ఓ యువకుడు ప్రేమపేరుతో వేధింపులకు గురిచేయడంతో మనస్థాపం చెందిన మైనర్ బాలిక ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. కుషాయిగూడ ఏసీపీ మహేశ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి ఆర్టీసీకాలనీలో తల్లితో కలిసి ఉండే శారద ఇటీవల జవహర్ నగర్ శ్రీరామనగర్ కాలనీకి వచ్చి అద్దె ఇంట్లో ఉంటున్నారు. కంటోన్మెంట్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికురాలిగా శారద పనిచేస్తుండగా, భర్త కుమార్ సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. శారద పెద్ద కుమార్తె శాలినీ(16) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని హాస్టల్లో ఉంటూ 9వ తరగతి చదువుకుంటుంది. సుమారు నెల రోజుల క్రితమే బాలాజీనగర్ శ్రీరామనగర్ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. బోనాల పండుగకు ముందే శాలిని ఇంటికి వచ్చింది. వీరు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే బోడశివ(20) శాలినిపై మనసు పారేసుకున్నాడు. శివ కూల్డ్రింక్స్ దుకాణంలో పనిచేస్తూ బాలికతో చనువుగా ఉండేవాడు. బాలికకు మాయమాటలు చెప్పి... ప్రేమిస్తున్నాని వెంటపడటంతో తీవ్ర మనస్థాపం చెందింది. ఈ నెల 1న గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో తల్లి శారద కురగాయలు తీసుకురావడానికి బయటకు వెళ్ళింది. ఈ క్రమంలో మనస్థాపం చెందిన బాలిక ఇంట్లో ప్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇంటికి వచ్చిన తల్లి బాలికను తలుపులు తీయమని ఫోన్ చేసిన స్పందించలేదు. అనుమానం వచ్చిన తల్లి చుట్టుప్రక్కల వారి సాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా అప్పటికే ఉరివేసుకుని కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. శివ అనే యువకుడు ప్రేమపేరుతో మానసిక వేధింపులకు గురిచేయడంతోనే బాలిక మరణించిందని తల్లి శారద ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**యువకుడిపై పలు సెక్షన్లలో కేసులు నమోదు : ఏసీపీ మహేశ్**



మృతురాలి తల్లి శారద ఫిర్యాదు మేరకు బోద శివపై 305, 78, ఏఎన్ఎస్ సెక్షన్, ఫోక్సో 11, 12తో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు కుషాయ ంగూడ ఏసీపీ మహేశ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలిం చారు. ఎలాంటి సూసైడ్ నోట్ వంటివి లేవని మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం సహాయ నిధి ఆర్థిక సాయం అందజేత



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ నివాసి యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో డబ్బులు పెట్టి చికిత్స చేసుకోగా వారికి సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కో సహకారంతో 90 వేల రూపాయలను సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేయించి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ ప్రజలందరు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని,పార్టీలకు అతీతంగా సీపీఐ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్,రచయిత మోహన్ బైరాగి, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్ మునిసిపల్ అధ్యక్షుడు రాములు,స్థానిక నాయకులు బాబు, రాములు, సోమన్న,రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**



**చేవెళ్ల ఆగస్టు 02 ( నినాదం న్యూస్):**

అర్హులైన రైతులందరికి రుణమాఫీ వర్తింప చేయాలనీ, పేదలందరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని పాలమకుల జంగయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో చేవెళ్ల నియోజక వర్గం నాలుగు మండలాల భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ కౌన్సిల్ నిర్మాణ మహాసభను మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో నాలుగు మండలాలకు సంబంధించిన మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది చేవెళ్ల మండల కార్యదర్శిగా ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శిగా ఎండి మక్బూల్ వడ్ల మంజులను మొయినాబాద్ మండల కార్యదర్శిగా కె శ్రీనివాస్ శంకర్‌పల్లి మండల కార్యదర్శిగా సుధీర్ షాబాద్ మండల కార్యదర్శిగా నక్క జంగయ్యను అదేవిధంగా కార్యవర్గ సభ్యులను కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య నాలుగు మండలాల కార్యవర్గ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చొరవతోనే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు

**- బాబయ్య నాయుడు భాజపా నాయకుడు**

**కొడంగల్ ఆగష్టు 2 నినాదం న్యూస్**



గత ముప్పై ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లును భారత ప్రధాని నరేంద్రమోడీ చొరవతోనే భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందనీ భాజపా సీనియర్ నాయకుడు బాబయ్య నాయుడు అన్నారు. ఈసందర్భంగా శుక్రవారం బొంరాస్ పేట్ మండల కేంద్రంలో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం చరిత్రలో మరుపురాని ఘట్టం అన్నారు. వర్గీకరణ బిల్లును రాష్ట్రాలకు అధికారమివ్వటం శుభసూచకం అన్నారు.ఈ వర్గీకరణ ను భాజపా బొంరాస్ పేట్ శాఖ తరఫున స్వాగతిస్తున్నామన్నారు. భాజపా దళిత మోర్చా అధ్యక్షుడు డి.జనార్ధన్, భాజపా సీనియర్ నాయకుడు టి.నాగేందర్, యు.జగదీశ్వర్, ఈ.మల్లేశం, ఆలమయ్య, మాజీ ఎంపిటిసి శ్రావణ్ గౌడ్, సిహెచ్ నర్సింలు పాల్గొన్నారు.

# ఉద్యమాల ఫలితమే వర్గీకరణ సాధ్యమైంది

**ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్**

**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 2: నినాదం న్యూస్ :**

ఉద్యమాల ఫలితమే ఎస్సీల వర్గీకరణ సాధ్యమైందని, 30ఏళ్ళనాటి నిరీక్షణకు సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగ సామాజిక వర్గంలో ఊపిరిపోసినట్టు అయిందని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ అన్నారు. సుప్రీంకోర్టులో ఎస్సీల వర్గీకరణ తీర్పు జస్టిస్ చంద్రచూడ్ నేత్రుత్వంలో వెలవరించడంతో జవహర్ నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 76 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో మాదిగ ఉపకులాలు విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయి నష్టపోయారని, సుప్రీంకోర్టు తీర్పుతో 59 మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మందకృష్ణమాదిగ ఎస్సీల వర్గీకరణ పోరాటమే నేడు విజయం సాధించామని తెలపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. కొయ్యడా వెంకటేష్, తుటి శ్రీనివాస్, ప్రకాశ్, యాకస్వామి, అనంద్, నర్సయ్య, కన్నయ్యరాజు, శ్రీనివాస్, పరశురాం, శ్రీనివాస్, సునీల్, ఐలయ్య, నరేందర్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



**మరో నెల్సన్ మండేలా మందకృష్ణ మాదిగ**

**- బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 నినాదం న్యూస్:**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ముందుకు తీసుకుపోయే ఏకైక పార్టీ బిజెపి అన్నారు. దశాబ్దాలుగా దాదాపు 30 ఏళ్ల కాలం పాటు జాతి కోసం పాటుపడ్డ మందకృష్ణ మాదిగ దండోరా చరిత్ర చాలా గొప్పదని, మరో నెల్సన్ మండేలా మాదిరి మందకృష్ణ త్యాగం నిలుస్తుంది అన్నారు. ప్రపంచం మొత్తం ప్రధాని నరేంద్ర మోడీనీ కౌగిలించుకోవాలని ఎదురు చూస్తే, నరేంద్ర మోడీ మాత్రం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మందకృష్ణ మాదిగను అలింగణం చేసుకున్నారని వారి చెలిమే ఈరోజు జాతి కలలకు సన్నద్ధమైందని సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ మందకృష్ణ మాదిగకు అభినందన ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్య, యువ నాయకులు రాజు, రమేష్, శ్రీనివాస్, మొల్లప్ప, జనార్ధన్, గోవర్ధన్, అరవింద్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రుణమాఫీ కానీ రైతులు 5లోపు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి**

**చేవెళ్ల ఆగస్టు2 (నినాదం న్యూస్):**

రైతుల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, రుణమాఫీ కానీ రైతులు ఆగస్టు ఐదు లోపు దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని కుమ్మెర బస్తేపూర్ ఆలూరు పలు పలు గ్రామాల్లో సందర్శించారు. అనంతరం రైతులకు రుణమాఫీ గురించి అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ కాని వారు ఎలాంటి ఆందోళన చెందకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. రుణమాఫీ అయిన రైతులు మళ్లీ కొత్త రుణాలు తీసుకోవచ్చని సూచించారు. ఆలూరు గ్రామంలోని ఎస్బిఐ బ్యాంకును సందర్శించారు. రుణమాఫీ అయిన రైతుల క్రాప్ లోన్ గురించి బ్యాంకు మేనేజర్ తో చర్చించారు. అర్హులైన రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేయాలని సూచించారు. రుణమాఫీ కానీ రైతులు ఆగస్టు 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడిఏ రమాదేవి మండల వ్యవసాయ అధికారి తులసి ఏ ఈ ఓ లు బాలకృష్ణ రమేష్ వరుణ్, వివిధ గ్రామాలకు రైతులు బేకరీ నరసింహులు వడ్డే వెంకటయ్య వడ్డే రామచంద్రయ్య వడ్డే నారాయణ పద్మ వీరేశం మల్లారెడ్డి మల్గారి లక్ష్మారెడ్డి అల్లాడ భోజిరెడ్డి పాల్గొన్నారు.





# జీవనోపాధిని మెరుగుపర్చడానికి అధికారులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 నినాదం న్యూస్:**
ప్రజల జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. ఐదు రోజుల పాటు రోజు వారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు త్రాగు నీరు సరఫరా అందించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల రహదారులకు స్వాగతం, ధన్యవాదాలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విష జ్వరాలను గుర్తించి అవసరమైన చికిత్సలను అందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో గృహాల నుండి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించి కంపోస్ట్ ఎరువును ఉత్పత్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల పరిదిల్లో మనుషులపై దాడి చేసే వీధి కుక్కల ను గుర్తించి స్టెరిలైట్ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

**స్వచ్ఛదనం పచ్చదనపై వ్యాసరచన, పద్య గేయ పోటీలు**
స్వచ్ఛధనం పచ్చదనంపై 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, పద్య గేయాలలో పోటీలు నిర్వహించి మొదటి బహుమతి, రెండవ బహుమతుల కింద నగతు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా గోడలపై పెయింటింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి: కలెక్టర్**
లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో ప్రణాళిక బద్ధంగా వన మహోత్సవాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నూతన పార్కులకు శ్రీకారం చుట్టి సుందరీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాల నిమిత్తం ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు సమస్యలను పరిస్కరించడంతో పాటు ఒరిగిన స్తంబాలు, వ్రేలాడుతున్న వైర్లను సరిచేయాలని విద్యుత్ అదికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, డీఇఓ రేణుకాదేవి, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు లబ్దిదారులకు పూర్తి లబ్దిని అందించేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 ( నినాదం న్యూస్)**
దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్దిని అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో దళితబంధు చింతకాని మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి, పథక అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో దళిత బంధు పథక అర్హులైన లబ్దిదారులందరికి పథక లబ్ధి చేకూరేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. మండలంలో 25 గ్రామాల నుండి 3,462 మంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దళితబంధు పథకం క్రింద వివిధ రకాల యూనిట్లను మంజూరు చేసి, గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. యూనిట్ల విలువను బట్టి, దళితబంధు పథక అర్హత మంజూరు మొత్తం నుండి నిధులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. 1,888 మంది లబ్దిదారులకు పూర్తి మొత్తం అందజేయగా, మిగతా వారికి వారి వారి ఎంపిక ప్రకారం మొత్తాన్ని అందజేశామన్నారు. యూనిట్, యూనిట్ ధర, ఇంకనూ దళితబంధు అర్హతలో చెల్లించాల్సిన మొత్తం, గ్రామాల వారీగా, లబ్ధిదారుల వారీగా నివేదిక సమర్పించాలన్నారు. లబ్దిదారులకు మంజూరు యూనిట్, ప్రస్తుతం దాని పరిస్థితి, లబ్దిదారుడు అట్టి యూనిట్‌తో ఉపాధి పొందుతున్నది, ఇప్పటి వరకు మంజూరు పోనూ, మిగిలిన సొమ్ముతో ఏమి చేయదల్చుకున్నది, యూనిట్ సంబంధ ఉపకరణాలు లేదా మరో యూనిట్ మంజూరు విషయమై లబ్దిదారునితో చర్చించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, లబ్దిదారునికి ఆర్థికాభివృద్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎస్సి కార్పొరేషన్ అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ అధికారి నవీన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు/ చింతకాని మండల దళితబంధు పథక ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ అకాడమీలో కరెంట్ షాక్‌తో ఉద్యోగిని మృతి

**- అకాడమీ యాజమాన్యం పట్టించుకోని వుంటే ప్రమాదం జరిగేది కాదంటున్న కుటుంబ సభ్యులు**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (నినాదం న్యూస్)**
తెలంగాణం ఖమ్మం,ఆగస్టు 2బీ గోటం నాగలక్ష్మి, భర్త నాగయ్య (26) మఠంపల్లి మండలం అంజలిపురం గ్రామం నాగలక్ష్మి గత 5 సంవత్సరాలుగా డాక్టర్ అకాడమీలో వంట పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు హాస్టల్లో కరెంట్ షాక్ తగిలి మరణించడంతో హతాహుటిన హాస్పిటల్ యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆమె చనిపోయిందని డాక్టర్ నిర్ధారించడంతో ప్రభుత్వంలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్స్ అకాడమీలో వంట మాస్టర్ గా పనిచేస్తూ భార్యాభర్తలిద్దరూ గత ఐదు సంవత్సరాలుగా క్యాంపస్‌లో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో రూమ్స్‌కి సంబంధించిన తాళపు చెవులను గ్రౌండ్ ఫ్లోర్‌లో నుంచి పై ఫ్లోర్‌లో ఉన్న మరో మహిళకు తాళపు చెవుల గుత్తిని పైకి విసర్గ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో నాగలక్ష్మి చిన్న రాడు సాయంతో తీసే ప్రయత్నం చేయగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గత కొన్ని రోజులుగా ఇక్కడికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులు ఏ క్షణంలో అయినా పిల్లలు ఈ వైర్లు పట్టుకునే అవకాశం ఉంది కనుక పిల్లలకు వైరులతో ప్రమాదం ఉందని గమనించిన కొంతమంది పిల్లల తల్లిదండ్రులు ఈ వైర్లను ఏదైనా సెక్యూరిటీ చేయాల్సిందిగా సూచించిన సరే అకాడమీ యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోలేదు వారు చర్యలు తీసుకోకపోవడం వల్లనే మహిళా మరణించింది అని కాదు కుటుంబ సభ్యులు వాపోయారు.

# తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యకరం : జిల్లా కలెక్టర్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 ( నినాదం న్యూస్)**
ఖమ్మం, తల్లి పాలు బిడ్డకి ఎంతో ఆరోగ్యకరమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖచే నిర్వహించిన ర్యాలీని పెవిలియన్ గ్రౌండ్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తల్లి పాల ప్రాముఖ్యతను తెలుపుతూ, నినాదాలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలతో ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రి వరకు ప్రధాన రహదారి వెంబడి సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లి పాలు తమ బిడ్డలకి చాలా ఆరోగ్యకరమని, ప్రసవించిన అర గంట లోపు ముర్రు పాలు పట్టించాలని, అవి లేత పసుపు రంగులో ఉంటాయని, పిల్లల రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలని, ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు, అదనపు ఆహారం పెట్టాలని ఆయన అన్నారు. డబ్బా పాలు ఆరోగ్యానికీ హానికరమని, ఆరు నెలల వరకు నీరు, తేనే వంటి ఏ పానీయం పసి పిల్లలకు పెట్టకూడదని ఆయన తెలిపారు. గర్భవతులు మంచి పోషకాహారం తీసుకోవాలని, పప్పు ధాన్యలు, మాంస కృత్తులు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు న్యూట్రిషన్ ఆహారం ఇస్తారని, అందరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత అందరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఏ పిఓ ఆకస్మిక తనిఖీ



**మణుగూరు ఆగస్టు 2( నినాదం న్యూస్) :**
మణుగూరు సబ్ డివిజన్ పరిధి పినపాక మండలం ఎలిసిరెడ్డిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులకు నిత్యం వడ్డించే మెనూపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కూర్చుని ఉపాధ్యాయులు బోధించే విద్యను సున్నితంగా పరిశీలించార ఉపాధ్యాయ బోధనలో మార్పు రావాలని ఆయన సూచించారు. అనంతరంఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ను పరిశీలించారు గైర్హాజర్ సిబ్బంది వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు బోధించే బోధనలో గణిత శాస్త్రం ఇంగ్లీషు సామాన్య శాస్త్రం బోధన విధానాలను మార్పు చేసి బోధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాల హాస్టల్ గదులను పరిశీలించి అపరిశుభ్రతపై సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వంటశాలలోకి తినుబండారాలను ఆయన పరిశీలించి ప్రతిరోజు గుడ్డు పండు ఫలాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. పాఠశాల చుట్టుపక్క ప్రాంతాల్లో వర్షాలు కురిసి బురదమయంగా తయారైందని ఇటువంటి సందర్భాల్లో విద్యార్థులను బయటకు పంపకుండా సరైన రక్షణ కల్పించాలని ఆయన సూచించారు. హాస్టల్ వదిలి బయటికి వెళ్లే విద్యార్థులు రాత్రి వేళలో క్రిమి కీటకాల విషపురుగులతో ప్రమాదం పొంచి ఉందని దీనిపై హాస్టల్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విధాలుగా విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఆయన సూచించారు. వర్షాకాలం కావడంతో వాతావరణ వచ్చే మార్పులతో విద్యార్థులకు అనారోగ్యం ఏర్పడే ప్రమాదం ఉందని ఇట్టి విషయంపై హాస్టల్ వార్డెన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను విద్యార్థులకు అందించాలని సూచించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ మూడు సబ్జెక్టులపై అవగాహన కలిగిన ఉపాధ్యాయుని వినియోగించాలని అవగాహన లేని ఉపాధ్యాయులను బోధనకు వినియోగించవద్దని సూచించారు. హాస్టల్ పాఠశాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐడిబిఐ డిడి అధికారులు పాల్గొన్నారు.

# పానీనకల్ ఆధారాలతో ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయాలి

**- తాసిల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనేతరుల రైతులు, ఎంపీపీ ధర్నా**



**ఆళ్లపల్లి ఆగస్టు 2 నినాదం న్యూస్**
ఆళ్లపల్లి, మర్కోడు పంచాయతీలకు సంబంధించిన గిరిజనేతర రైతులకు రుణమాఫీ కాకపోవడంతో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి రైతులతో కలిసి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయం వద్ద పానీనకల్ ఆధారాలతో ఉన్న రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలని ధర్నా చేసిన అనంతరం ఎంపీపీ, రైతులు తాసిల్దార్ శకుంతలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి విలేఖరులతో మాట్లాడుతూ... మ్యాన్యువల్ పహానిలు ఉన్న గిరిజనేతర రైతులకు గత ప్రభుత్వాలు రుణమాఫీ చేస్తూ రావడం జరిగిందని, కానీ ఈసారి మాత్రం,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకంలో మాన్యువల్ పహానిలు ఉన్న గిరిజనేతర రైతులకు రుణమాఫీ చేయడం లేదని, ఈ సమస్య జిల్లా వ్యాప్తంగా ఉంది కాబట్టి స్థానిక ఎమ్మెల్యే, ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గిరిజనేతర రైతులను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, మాజీ కోపరేటివ్ చైర్మన్ యాసరపు బాబు, కాసబోయిన వెంకటేశ్వర్లు, వగలబోయిన సతీష్, చామకూరి నరేష్, రైతులు పాల్గొన్నారు.

## క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయండి : టిడిపి




**ఇల్లందు,ఆగస్టు2(నినాదం న్యూస్):**
మున్సిపాలిటీ పరిధిలోని క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 76 ద్వారా పట్టణంలో క్రమబద్ధీకరణ అవకాశం కలిగిన పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. దరఖాస్తు చేసుకున్న దాదాపు 17 వందల ఇండ్లకు పట్టాలు మంజూరు కాక పెండింగ్ లోనే ఉన్నాయన్నారు.తక్షణమే ఎమ్మెల్యే కోరం కనకయ్య,సంబంధిత అధికారులు స్పందించి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి న్యాయం చేయాలని శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

## వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం : మాదిగ జేఏసీ



**ఇల్లందు,ఆగస్టు2(నినాదం న్యూస్):**
ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునివ్వడంతో ఇల్లందు నేతలు హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తు న్నామని, వర్గీకరణ కొరకు కృషి చేసిన న్యాయమూర్తులకు రుణపడి ఉంటామన్నారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఢిల్లీ కేంద్రంగా చేసిన ఉద్యమాల ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు అని వర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధూరి రవి,నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల శ్రీనివాస్, వెంకన్న, రాజలింగు, విజయ్,రమేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- మాణిక్యారం.. ఉసిరికాయలపల్లిలో ఫ్రైడే డ్రైడేలు నిల్
- ప్రజా సమస్యలను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది
- మొద్దు నిద్రలో అధికారులు



**కారేపల్లి, ఆగస్టు 02 (నినాదం న్యూస్):**
ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుద్ధంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా నుండి మొదలు రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్న మండలంలో మాత్రం పారిశుధ్యం పడకేస్తుంది. ఉసిరికాయలపల్లి, మాణిక్యారం పంచాయితీలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. ఈ పంచాయతీల్లో ఫ్రైడే లు, డ్రైడేలు అధికారులు పూర్తిగా విస్మరించారు. దీనికి నిదర్శనమే శుక్రవారం చేయించాల్సిన పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించారు.

**ఎందుకింత నిర్లక్ష్యం**
ఒకవైపు ప్రజలు రోగాల బారిన పడి విష జ్వరాలు వ్యాప్తి చెంది కొంతమంది మరణించిన దాఖలాలు కూడా కారేపల్లి మండలంలో ఉన్నాయి. అటువంటి పరిస్థితి దారుణంగా ఉన్న అధికారులు మేల్కొని వాటి నుండి ప్రజలను కాపాడాల్సింది పోయి మొద్దు నిద్ర వ్యవహరిస్తున్నారు.

**వీరి నిర్లక్ష్యం వీడే దెట్లా**
ఈ పంచాయతీలో పారిశుద్ధ్యం ఏ వీధి చూసిన కంపు కొడుతుంది. పర్యవేక్షించాల్సిన పల్లె దావఖాన వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. వీరి కార్యాలయాల్లో చుట్టుపక్కలనే రోడ్లు పైనే బురద, పశువుల వ్యర్థాలు ఇతరత్రా వాటితో కంపుమయంగా మారుతున్నాయి. వీరి నిర్లక్ష్యం ఎలా వేడుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పై పైనే మెరుగులు**
పారిశుధ్యం పనులు చేపట్టాలని ఆదేశాలు ఉండటంతో ఈ రెండు పంచాయతీల్లో పై పైనే మెరుగులకే సిద్ధపడుతున్నారు. అందరికీ కనపడేటట్టు బ్లీచింగ్ పౌడర్లు చల్లించడం, పనులు చేస్తున్నట్టు బజార్లో తిరగడం వంటి వాటితో మామ అనిపిస్తున్నారు. వీరి పనితనం చూడాలంటే జిల్లా కలెక్టర్ నుండి మొదలు జిల్లా ఆఫీసర్ల వరకు ఈ పంచాయతీలో బజార్లు క్షేత్రస్థాయిలో తిరిగితే చాలు వీరి పనితీరు కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది.

## చింతకానిలో నేడు బట్టి విక్రమార్క పర్యటన



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగష్టు 2(నినాదం న్యూస్)**
ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం ఉదయం 10:30నిముషాలకు చింతకాని రైతు వేదిక నందు దళిత బంధు ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్‌లత ోసమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండలంలోని దళిత బంధు లబ్ధిదారులు మరియు రెండవ విడత దళిత బంధు నిధులు రానివారు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొనవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు కోరారు.

## వర్గీకరణ కోసం కృషి చేసిన ప్రధాని మోడీకి కృత్ణతలు : పవన్ కళ్యాణ్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 2(నినాదం న్యూస్)**
ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారంఎస్సీ వర్గీకరణ కోసం కృషిచేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి 30 ఏళ్ల కల నెరవేర్చిన బిజెపి దేశ నాయకత్వానికి అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఎంఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ స్టూడెంట్ యూనియన్ నాయకులు పవన్ కళ్యాణ్ మాదిగ కృత జ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విజయాన్ని జాతి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు అంకితం ఇస్తున్నట్లు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



**ఇల్లందు,ఆగస్టు2(నినాదం న్యూస్):**
సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వార్డ్ కౌన్సిలర్ కడకంచి పద్మ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వర్షాకాలంలో నీటి నిలువ వలన కలిగే అనర్ధాలతో పాటుగా పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితే దోమల నివారణకు కృషి చేసినట్లేనన్నారు. కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్,మున్సిపల్ సిబ్బంది,ఆర్పీలు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**మణుగూరు ఆగస్టు 2( నినాదం న్యూస్) :**
రెండు దశాబ్దాల కాలం నాటి ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటం నేడు సుప్రీంకోర్టు తీర్పుతో ఒక దశగా చేరుకుంది. సుదీర్ఘకాలం పాటు నిర్విరామంగా పోరాటం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం ఫలించింది అని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎంపీ ఎస్ కార్యకర్తలు శుక్రవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు.

## తల్లిపాల వారోత్సవాలు



**ఆళ్లపల్లి ఆగస్టు 2 నినాదం న్యూస్**
తల్లిపాల ప్రాముఖ్యతపై మండల పరిధిలోని మర్కోడు అంబేద్కర్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయకుమారి మాట్లాడుతూ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, బిడ్డ పుట్టిన 1 గంటలోపు తల్లిపాలు పట్టించాలన్నారు. ఈ పాలని ముర్రుపాలంటారని, ఈ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుం దన్నారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుభద్ర,శిరీష, జయశ్రీ, విజయ, జయచిత్ర, లీలావతి, పద్మ ,కోటమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ రైతు పొలం బాట

**- గృహ జ్యోతి పథకంపై రైతులకు పలు సలహా సూచనలు**
**- విద్యుత్ శాఖ ఏడిఈ కోటేశ్వరరావు**

**ఆళ్లపల్లి/గుండాల ఆగస్టు 2 నినాదం న్యూస్**
గుండాల మండల పరిధిలోని ముత్తాపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బికం సింగ్, డిఈ నందయ్య, ఏడిఈ కోటేశ్వరరావు, ముత్తాపురం గ్రామ ప్రజలకు మోటార్ల దగ్గర కెపాసిటర్లు వాడటం వలన కలిగే ఉపయోగాలు, ఆటో స్టార్టర్ వాడటం వల్ల కలిగే నష్టాలను, మోటార్ల దగ్గర విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు ఎలా అరికట్టాలో, విద్యుత్ చౌర్యం చేయరాదని, గృహజ్యోతి పథకం గురించి పలు సలహా సూచనలతో రైతులకు వివరంగా వివరించారు. విద్యుత్ సిబ్బందిని ఉద్దేశించి రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు, రవి, రాము, విద్యుత్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# కాటారంలో విస్తరిస్తున్న గుడుంబా రక్కసి

**నినాదం కథనానికి స్పందన.**






**గుడుంబా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గుడుంబా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే తెలిపారు. "నినాదం" దినపత్రికలో వచ్చిన "కాటారంలో విస్తరిస్తున్న గుడుంబా రక్కసి" కథనానికి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే స్పందించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో గుడుంబా స్థావరాలపై ఎస్పి ఆదేశాలతో ఏక కాలంలో పోలిసు, ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో 1620 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, ఏడుగురిపై కేసు నమోదు చేయగా, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం తో పాటు, 33 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, సంబధిత వ్యక్తులపై 10 కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ప్రభుత్వ నిషేధిత పదార్థాలు క్రయవిక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు. పల్లెలను పట్టిపీడిస్తున్న గుడుంబాను అరికట్టడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. అలాగే గుడుంబా సంబంధిత సమాచారాన్ని తమ పరిధిలోని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సీఐలు ఎస్సైలు పోలిసు సిబ్బంది. ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు .

## ఆలయ నిర్మాణం కోసం రూ.పది లక్షల విరాళం



**చింతపల్లి, ఆగస్టు 2(నినాదం న్యూస్):** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శివాలయాన్ని నిర్మించడానికి కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులునల్ల రఘుమారెడ్డి కుటుంబం సభ్యులు పది లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి, గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న నల్ల రఘుమారెడ్డి కుటుంబానికి గ్రామప్రజలు, ఆలయకమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మందకృష్ణ మాదిగ తెగింపే ఏబిసిడి వర్గీకరణ సాధన.

**ఎంఆర్పిఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు తలారి అశోక్.**



**తొర్రూరు ఆగస్టు 02 (నినాదం న్యూస్):** మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ని స్థాపించి 30 ఏళ్ల నుండి అలుపెరుగని పోరాటం చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేస్తానని ఇచ్చిన హామీ నీ నమ్మి బీజేపీ ప్రభుత్వానికి మద్దతునీచ్చిన మందకృష్ణ మాదిగ తెగింపే ఏబిసిడి వర్గీకరణ సాధ్యపడిందని మాదిగ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ నకిరేకంటి వెంకన్న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) తొర్రూరు మండల అధ్యక్షులు తలారి అశోక్ లు అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ 30 ఏళ్ల పోరాట ఫలితంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యపడిందని ముఖ్యంగా మందకృష్ణ మాదిగ వల్లనే ఇది సాధ్య పడిందని.. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో కేంద్రం లో అధికా రంలో ఉన్న ఎన్డీఏ కూట మికి మద్దతు నిస్తున్న తరుణంలో మాదిగలలోనే కొంతమంది సపోర్టు చేయకపోయినా ధైర్యం చేసి మద్దతునిచ్చి మాదిగల ఓట్లతో మూడోసారి అధికా రంలోకి తీసుకురావడానికి ప్రత్యేక కృషి చేసిన మందకృష్ణ మాదిగ తెగింపు వల్లనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చసిన ఏడుగురు న్యాయమూర్తుల సలహాలు సూచ నలతో వర్గీకరణ ఏర్పాటు చేయాలని సంకల్పంతో కమిటీని వేస్తే ఏడుగురిలో ఆరుగురు న్యాయమూర్తులు బలంగా ఏబిసిడి వర్గీకరణ చేయాలని తీర్పునిచ్చిన సందర్భంగా ఏబిసిడి వర్గీకర ణకు తీర్పు నిచ్చిందని అన్నారు. ఈ విజయం ఎమ్మార్పీఎస్ లో అసువులు బాసిన మాదిగల అమరులకు అంకితం అని మందకృష్ణ మాదిగ అనడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. మందకృష్ణ మాదిగ తో పాటు ఏబిసిడి వర్గీకరణకు ప్రతిపాదించిన కేంద్ర ప్రభుత్వానికి సపోర్టు చేసిన పార్టీలు సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం.



**హుజూర్ నగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ ):** హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో వికాస తరంగిణి హుజూర్ నగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరం లో వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించి, అవసరం మేరకు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి, చక్కర సైదమ్మ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మంత్రి ప్రగడ గిరిజకుమారి, వికాస తరంగిణి కమిటీ సభ్యులు కొత్త కళావతి, కలకుంట్ల మాధవి, భారతమ్మ, ఆరేటి లక్ష్మి, వంకాయల పద్మావతి, ఓరుగంటి విజయ, పొట్టుముత్తు సోమలక్ష్మి, కామిశెట్టి స్వామి ఇందిరా, పెద్దారపు భవానిగ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం



**చింతపల్లి, ఆగస్టు 2(నినాదం న్యూస్)** తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ అన్నారు. మండలంలోని వర్కాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ, 6నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలని సూచించారు.తల్లి పాలు ఇవ్వడం వలన తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పుణ్యాలు, వజ్రమ్మ, హెల్పర్ శారద, ఆశా వర్కర్, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడికి సన్మానం



**కోదాడ,ఆగస్టు 2(నినాదం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకి హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రవణ్ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీ ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి " కొండపల్లి ఆంజనేయులు" ను శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కత్తి భగత్ , బెజవాడ చంద్రరావు , దేవపంగు సాయి , బెజవాడ ప్రేమ్చంద్, చింతా కుమార్, దిలీప్,కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు బైరు శ్రీను , మరియు డా. జానకిరాం, మిత్రులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు .

## బీజేపీ బలోపేతానికి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి

**బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్.**



**తొర్రూరు ఆగస్టు 02 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ బీజేపీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం తొరూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనాథ్ మాట్లాడుతూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తొర్రూరు అర్బన్ అధ్యక్షుడుగా బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ నియమించినట్లు తెలిపారు. బీజేపీ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు.తొర్రూరు పట్టణానికి చెందిన శీలం శ్రీనాథ్ 20012నుండి ఏబీవీపి కార్యకర్త.గతంలో ఏబీవీపి కళాశాల ప్రెసిడెంట్ గా, పట్టణ కార్యవర్గ సభ్యులు గా పనిచేసి అనేక విద్యార్థి ఉద్యమాల్లో సరిగ్గా పాల్గొన్నందుకు. 2019లో బీజేపీ లో చేరి 2020 నుండీ బూత్ కమిటీ అధ్యక్షులు గా, పట్టణ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తు పార్టీలో చెరుగ్గా పాల్గొంటున్న నాపై నమ్మకం తో భాధ్యతలను అప్పగించిన బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వై.వీ.రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి, బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, మరియు నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్స్ కొరకై రిలే నిరాహార దీక్ష ప్రారంభించిన వేల్పుల, ఎర్రచంద్రమౌళి




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లో అంబేద్కర్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ కొరకై అంబేద్కర్ నగర్ , జితేందర్ సింగ్ నగర్, లబ్ధిదారులు గత రెండు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు, హనుమకొండ తాశీల్దార్ కార్యాలయం ప్రక్కన బాలసముద్రం లో చేపట్టడం జరిగినది.ఈ సందర్భంగా శుక్రవారం (ఎఐటీయుసి) హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ఎస్సీ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎర్రచంద్రమౌళి దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ హనుమకొండ జిల్లా బాలసముద్రం లోని సర్వే నెంబరు 1066 లో గత యాభై సంవత్సరాల క్రితం నుండి బతుకు తెరువు కోసం వలస వచ్చిన దాదాపు 600 కుటుంబాలు పేద ప్రజలు అంబేద్క ర్ నగర్, జితేందర్ సింగ్ నగర్ పేర్ల తో గుడిసెలు వేసుకొని జీవించేవారని, 2012లో అప్పటి కేంద్ర ప్రభుత్వం రాజీవ్ అవాజ్ యోజన పథకం తీసుకువచ్చారని, ఆ పథకం పైలెట్ ప్రాజెక్టు కింద అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ ను ఎంపిక చేసి అప్పటి మున్సిపల్ కమిషనర్ వారు సిబ్బందితో సర్వే చేయించి 576 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఉచితంగా డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లను నిర్మించి ఇస్తామని చెప్పడంతో ఆర్ ఏ వై పథకాన్ని స్థానిక ప్రజలు తిరస్కరించారని, 2015 లో కెసిఆర్ తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా వరంగల్ నగరానికి వచ్చినప్పుడు అంబేద్కర్ నగర్, జితేందర్ సింగ్ నగర్ పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ పథకం కింద ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి భూమి పూజ చేసి వెళ్లడం జరిగిందని, నమ్మిన ప్రజలు తాము నివసిస్తున్న గుడిసెలను ఖాళీ చేసి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకుని కొందరైతే మిగతావార్డులో చిన్న చిన్న ఇండ్లు కిరాయి ఉంటూ నివసిస్తున్నారని, గత రాష్ట్ర ప్రభుత్వం 2016 జనవరిలో ఇండ్ల నిర్మాణం ప్రారంభం చేసి 2019 జనవరిలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి ఇవ్వకుండా గుడిసె వాసులను మోసం చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూమ్స్ ను అర్హులైన ఈ ప్రాంత వాసులకు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నా రని, అంబేద్కర్ కాలనీ, జితేందర్ సింగ్ నగర్ కాలనీ లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని వీరు చేస్తున్న రిలే దీక్షలకు, సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే కాం గ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి వెంటనే పంపిణీ చేయాలని, ఏఐటీయూసీ హను మకొండ జిల్లా సమితి ప్రభుత్వానికి విన్నపిం చారు. కార్యక్రమంలో సవరం రఘు, చంద్ర గిరి రమేష్, గద్దపాటి లవ కుమార్, రామంచ సతీష్, వంగాల రాజశేఖర్, సాయికుమార్, కుర్సపల్లి రాజు, గుర్రం రాజు, శేషు, వంశీ రంజిత్, లక్ష్మణ్ సుధాకర్, నితీష్ ,సుందర్, బాబు, పరమే శ్వర్, ప్రశాంత్, సైదులు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదులు నిర్మించాలి..

**జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి**



**కేసముద్రం ఆగస్టు 2, నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు సందర్శించిన సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ చెట్ల కిందనే వంటలు వండుతున్నారని దీనివల్ల వర్షాకాలంలో వర్షాలు పడడం వల్ల వంట చెరుకు తడవడం వల్ల అన్నం ఉడికి ఉడుకక ఉండడంవల్ల అది తిన్న విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని అన్నారు. ఎక్కడైతే ప్రభుత్వ బడులలో వంట గదులు లేనిచోట తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వంట గదులు నిర్మించి కనీస సౌకర్యం కల్పించాలని ,రాష్ట్ర ప్రభుత్వమే కోడిగుడ్లు, వంట గ్యాస్ సిలిండర్ను ప్రభుత్వమే సప్లై చేయాలని అన్నారు. విటమిన్స్ కార్మికులకు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు రూ. పదివేల వేతనం ఇవ్వాలని, గతంలో కాకుండా ఈ ప్రభుత్వమైన మధ్యాహ్న భోజన కార్మికులకు నెల నెల బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పనులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లలిత శ్రీలత కుంట విజయ జ్యోతి శోభ కుంట లలిత మరియు దండు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు...



**హుజూర్ నగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ ):** పట్టణంలోని 13వ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేశారు. శిశువుకు తల్లిపాలు ఎంత ముఖ్యమో వివరించారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ తాళ్లూరి మాలతి, హెల్పర్ లలిత,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చింతపల్లి, ఆగస్టు 2(నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు గోవిందు అంజలి తల్లిపాల విశిష్టతను తల్లులకు సమగ్రంగా వివరించారు. అనంతరం వీధులలో చిన్నారుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ సల్మా, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## దారా శ్రీనివాస్‌కు ఆత్మీయ వీడ్కోలు...



**తుంగతుర్తి,ఆగస్టు2(నినాదం న్యూస్):** నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న దార శ్రీనివాస్ కు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ మారయ్య అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ధారా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఈజీ ఎస్ గ్రామపంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,ఎంపీటీసీలు తనకు ఐదు సంవత్సరాలుగా సహకరించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.తదనంతరం ఆయనను శాలువాలతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరం మణి,ఏపీఓ రవి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలు

**కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్**



**కేసముద్రం ఆగస్టు 2, (నినాదం న్యూస్):** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఒక జాతికి, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికి ఒక పతాకం అవసరమన్న గొప్ప వాస్తవాన్ని వెంకయ్య తెలుసుకొని జెండా ఎలా ఉండాలనే సమస్యనే అభిమాన విషయంగా పెట్టుకొని దాని రూపకల్పన చేసి 1916లో లక్నోలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో జాతీయ జెండాను ఎగరవేశారన్నారు. పింగళి వెంకయ్య మన తెలుగు వాడు అవడం మనందరం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ



**కేసముద్రం ఆగస్టు 2, (నినాదం న్యూస్)** మామిడి అశోక్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా కేసముద్రం పీహెచ్సీలో శుక్రవారం రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ జడ్పీ యర్నం శ్రీరాములు, పాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, సభ్యులు చింత కర్ణాకర్, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మడిపెద్ది వెంకటేష్, ప్రభాకర్, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ నంబికిషోర్, సిహెచ్ఓ విజయ మేరీ, డాక్టర్ సాజీద్, శ్యామల తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నంబికిషోర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ఎనలేనివని ఇలాంటి వేడుకలు ప్రభుత్వాసుపత్రిలో జరపడం చాలా ఆనందదాయకమని అన్నారు .

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్)** ఆగస్టు 5 నుండి 9 వరకు వనపర్తి జిల్లాలో జరిగే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఒ సి లోని సమావేశ మందిరంలో కార్యక్రమ అమలు పై మండల ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓలు, ఎంపీఒ లతో సమావేశం నిర్వహించి విధి విధానాలు తెలియజేశారు.ప్రతి గ్రామము పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడే విధంగా చేయడానికి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించింది అన్నారు. ఆగస్టు 5 నుండి,9 వరకు ప్రతిరోజూ పారిశుధ్యం, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తూ రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఆగష్టు 5వ తేదీన ప్రారంభ రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతను భాగస్వాములను చేస్తూ ఒక ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలో ఒక గోడ పై స్వచ్ఛదనం పచ్చదనం ప్రతిబింబించే విధంగా చిత్రలేఖనం చేయించాలి. విద్యార్థులుతో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి. ప్రజలు చెత్తను ట్రాక్టర్ లో కాకుండా వీధుల్లో వేసే ప్రాంతాలను గుర్తించాలి. మొక్కలు నాటాలి.

ఆగష్టు 6 నాడు తాగు నీటి పై కార్యక్రమం గ్రామంలోని అన్ని తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలి. నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. చెరువు కట్టల పొడవునా మొక్కలు నాటించాలి. సాముహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించాలి. 300 గజాలు ఆపైన స్థలంలో నిర్మించిన గృహాలకు ఇంకుడు గుంతలు ఉన్నాయా అని పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. ఆగష్టు 7న మురుగు కాలువలు శుభ్రం గ్రామం, మున్సిపాలిటీల్లో ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల్లో నిలువ నీరు లేకుండా చేయించాలి. ఒకవేళ నీరు తొలగించలేని పక్షంలో ఆయిల్ బాల్ వేయడం, గంబుజియ చేపలు వదలడం వంటివి చేయాలి. ఓపెన్ ప్లాట్ల లో ఉన్న పిచ్చి మొక్కలు, మురికిని శుభ్రం చేయించాలి. ప్లాటు యజమాని శుభ్రం చేయించని పక్షంలో అధికారులు శుభ్రం చేయించి జరిమాన వెయాలి. రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చించడం, మరమ్మతులు చేయించాలి. ఆగష్టు 8నాడు ఆరోగ్య దినోత్సవం ఆరోగ్య రీత్యా సీజనల్ వ్యాధుల పై పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించాలి. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి అనేది చర్చించాలి. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే నిర్వహించాలి.వీధి కుక్కలను నియంత్రించడానికి పశు వైద్యుల ద్వారా కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలి.

ఆగష్టు 9న డ్రై డే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణలిప్రభుత్వ భవనాల పరిసరాలు శుభ్రం చేయించడం, పాడుబడిన ఇళ్ళు, రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.పచ్చదనంలో భాగంగా అయిదు రోజులు స్థలం దొరికిన ప్రతి చోట మొక్కలు నాటడం, ప్రతి ఇంటికి పళ్ళ మొక్కలు ఇచ్చి వాటిని నాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ఊరికి స్వాగత మార్గంలో, ఊరి చివరి భాగంలో రోడ్డుకు ఇరువైపులా పెద్ద చెట్లు నాటించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇవ్వాళ రేపు మండల గ్రామ స్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలి. ప్రజలను భాగస్వాములు చేయాలి. ఆదివారం సాయంత్రం అన్ని గ్రామ పంచాయతీల్లో దండోరా వేయించాలి. చెత్త సేకరించి ట్రాక్టర్, ఆటో ల ద్వారా మైక్ ప్రచారం నిర్వహించాలి. ప్రతి అధికారి, సిబ్బంది ఈ కార్యక్రమ అమలు పై ప్రణాళిక ప్రకారం కృషి చేసి స్వచ్ఛ వనపర్తి దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు , ఎంపీఓ లు పాల్గొన్నారు.

### తపాల పొదుపు, పథకాలను, సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్)** తపాల శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ తపాల పొదుపు పథకాలను, సేవలను గాడేపల్లీ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సహాయ సూపరింటెండెంట్ వరంగల్ దక్షిణ ఉప మండలం అధికారి పి వర ప్రసాద్ కోరారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ మహానగరం సమీపం లోని గాడేపల్లి గ్రామం లో స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (DCDP) లో వివిధ వయస్సులో వున్న బాలికలు, వృద్దులు, ఉద్యోగస్తులు, గ్రామీణ ప్రజలకు తపాల శాఖలో వున్న సుకన్య సమృద్ధి యోజన (SSA), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం(SCSS), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్), ఇతర పథకాలు, తపాల జీవిత భీమా(PLI), గ్రామీణ తపాల జీవిత భీమా( RPLI), ఎలా ఉపయోగపడతాయని వివరించారు. అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్(%PPB) ద్వారా బ్యాంకింగ్ సేవలు, ఆధార్ సహిత చెల్లిపులు (AEPS), ఆక్సిడెంట్ పాలసీల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ (ZPSS) పాఠశాల ఉపాధ్యాయురాలు సరళ, కవిత మాట్లాడుతూ దశాబ్దాలుగా నమ్మక మైన సేవలు అందిస్తున్న తపాల శాఖను కొనియాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా సేవింగ్స్ ఖాతానుఉపయోగిస్తున్నామని గుర్తు చేస్తూ చేరువలో పోస్ట్ ఆఫీసు లోని పొదుపు పథకాలలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాడెపల్లి తపాల ఖాతాదారులు, ప్రజలు, సబ్ పోస్ట్ మాస్టర్ రంజిత్ కుమార్, మెయిల్ ఓవర్సీర్ రాజబాబు, స్థానిక తపాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### తపాలా శాఖ అందించే స్కీములను
# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచెందర్**




**కేసముద్రం ఆగస్టు 2, (నినాదం న్యూస్):** తపాల శాఖ ద్వారా అందించే వివిధ రకాల స్కీములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ వి. సుచెందర్ కోరారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పోస్ట్ మాస్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ,చిన్న పిల్లలకు, రైతులకు, అన్ని వర్గాల పౌరులకు తపాల శాఖ ద్వారా అందించబడే వివిధ పథకాలైన తపాల జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన, ఐపిపిబి ఖాతాల గురించి, చిన్న మొత్తాల పొదుపుల గురించి ఆయన అవగాహన కల్పించారు. అలాగే తక్కువ మొత్తంలో 520 రూపాయల ప్రీమియం చెల్లించి 10 లక్షల వరకు బీమా పొందవచ్చు అన్నారు. 749 రూపాయలు ప్రీమియం చెల్లించి 15 లక్షల వరకు జీవిత బీమా పొందవచ్చని తెలిపారు . 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు ఉన్న ప్రతి ఒక్కరు ఈ జీవిత బీమా తీసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. తక్కువ మొత్తంలో కూడిన జీవిత బీమా పాలసీలను తీసుకొని తమ కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దస్రు నాయక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య ,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామ పెద్దలు ఏకాంబరం, రవీందర్ మండలంలోని వివిధ గ్రామాల పోస్టుమాస్టర్లు శ్రీనివాస్ రెడ్డి, చందా గోపి , పింగిలి మల్లయ్య, కోతి వెంకటరమణ, మాధవి, శ్రీనివాసచార్యులు, రజిత, సుధాకర్, సుమన్, బాలు, పవన్, రవికుమార్, జనార్ధన్ ,అరవింద్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తల తండాలోని మహిళలకు చీరల పంపిణీ

**లైన్స్ క్లబ్ జీ.ఏ.టి సభ్యులు లయన్ వెంకట్ రెడ్డి**

**పుట్టినరోజు సందర్భంగా బొత్తల తండాలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ**



**తొర్రూరు ఆగస్టు 02 (నినాదం న్యూస్):** పుట్టినరోజులు పెళ్లి రోజులు తదితర శుభకార్యాలను పురస్కరించుకొని అవసరార్థులను ఆదుకునే సేవాగుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ జిహెచ్ సభ్యులు లయన్ వెంకట్ రెడ్డి అన్నారు. లైన్స్ క్లబ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఆఫ్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ, పూర్వ జిల్లా గవర్నర్, లయన్ ఎన్ వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా బత్తల తండాలోని మహిళలకు చీరల పంపిణీ చేసి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి ఏ టి సభ్యుడు లయన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లయన్ సభ్యుల జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. లైన్స్ క్లబ్ సభ్యులే కాకుండా పుట్టినరోజులు పెళ్లిరోజులను పురస్కరించుకొని ఇతరులను కూడా కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. నలుగురికి సేవ చేయాలనే మనసు కలిగిన వారు లైన్స్ క్లబ్ ను సంప్రదించి పెళ్లి రోజులు పుట్టినరోజుల సందర్భంగా దాతలుగా ముందుకు వస్తే అవసరార్థులకు మీరు అందించిన వస్తువులను అందజేయడం జరుగుతుందని.. ప్రతి ఒక్కరూ వేడుకల సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. గుత్తల తండాలో 50 మంది మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఏఎస్ లయన్ రేగూరి వెంకన్న, పీఆర్వో లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు, డి సి జెడ్ ఎం లయన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ లయన్ రేగూరి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి లయన్ తమ్మి రమేష్, కోశాధికారి లయన్ బోనగిరి శంకర్, సీనియర్ సభ్యులు తమ్మెర వీరభద్రరావు ముదుపు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు...

**పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి.**

**వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి..**




**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పల్లెల ప్రగతి పథంలో తమ వంతు సేవలందిస్తూనే,గ్రామంలోని అభివృద్ధి పనులైన సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, హైమస్ లైట్లు, పంచాయతీ భవనాలు, స్మశాన వాటికలు,కుల సంఘాల భవనాల, పాఠశాలల నిర్మాణాలు చేపట్టి, బిల్లులు రాక సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిలుపుమేరకు, శుక్రవారం అసెంబ్లీ ముట్టడి ఉండగా, బయలుదేరందుకు సిద్ధమవుతున్న వీణవంక మండలంలోని వీణవంక, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, చల్లూరు, దేశాయిపల్లి గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను శుక్రవారం ఉదయం 4 గంటలకు వీణవంక పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు.మాజీ సర్పంచ్లులు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో భాగంగా మాకు ఉన్న ఆస్తులు అమ్మి, అప్పులు తెచ్చి, గ్రామంలోని అభివృద్ధి పనులు చేశామని, కానీ ప్రభుత్వం 6 గ్యారంటీల పథకంతో , పాత బకాయిలను ఇచ్చిన దాఖలు లేవని, ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న మాజీ సర్పంచులు బిల్లులు రాక, అప్పుల పాలై, తీవ్ర మనోవేదనకు గురై, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పాత బకాయిలను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. ఈ అరెస్టులో వీణవంక మాజీ సర్పంచులు నీల కుమారస్వామి, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య, ఘన్ముక్ల మాజీ సర్పంచ్ జున్నుతుల సునీత మల్లారెడ్డి, చల్లూరు మాజీ సర్పంచ్ పొదిళ్ల జ్యోతి రమేష్, దేశయిపల్లి మాజీ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి లు ఉన్నారు.

## మాజీ సర్పంచులు అరెస్ట్



**నూతనకల్ ఆగస్టు 2 ఒనినాదం న్యూస్):** గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తాజాగా మాజీ సర్పంచులు రాష్ట్ర సచివాల ముట్టడిలో భాగంగా శుక్రవారం నూతనకల్ ఠాణా లో నగరానికి వెళ్లకుండా అడ్డుకుని ఎస్సై సైదులు ఆధ్వర్యంలో తరలించారు. మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ పోలీసుల రాజ్యం కనిపిస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచులు ఏం తప్పు చేశారని,ప్రజలకు సేవ చేయడం తప్ప అని ప్రశ్నించారు. వడ్డీలకు తెచ్చి గ్రామంలో అభివృద్ధి చేశామని ఇంతవరకు నయా పైసా కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదని ఆరోపించారు. ఈనాటి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, మాజీ సర్పంచులు బాబు, రామ్ రెడ్డి, నరసమ్మ, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ విద్యార్థులకు
# బంగారు పతకాలు




**కరీంనగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ ):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సమాచార పరిజ్ఞానం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని అందులో నైపుణ్యం పొందేటట్లుగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు సమాజంలో గొప్ప నిష్ణాతులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు అంతర్జాతీయ ఇన్ఫార్మెటిక్స్ ఒలంపియాడ్లో బంగారు, రజత కాంస్య పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు ఇన్ఫార్మెటిక్స్ పట్ల చాలా అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా తెలుపాలని తద్వారా వివిద అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని పోటీ పరీక్షలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని చెప్పారు. విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామని విషయాలను తెలియపర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో సిలవర్ జోన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ ఇన్ఫార్మెటిక్స్ పాఠశాలకు చెందిన జి. జోయల్డేవిన్, 5వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్ బంగారు పతకం, పి. క్రిష్ణచైతన్య శ్రీ, 6వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ రజత పతకం, యం. మనీష్, 7వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ కాంస్య పతకం, యన్. అనిరుద్, 7వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ రజత పతకం, ఎ. వర్షిత్ సాయి, 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కాంస్య పతకం, పి. శ్లోక, 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ రజత పతకం, టి. సర్వేశ్, 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ బంగారు పతకం, ధ్రువ్ శర్మ, 9వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ కాంస్య పతకం, వి. అభిరామ్, 9వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ రజత పతకం, క్రిష్ణప్రతీక్ రెడ్డి, 9వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ బంగారు పతకం, యం. ఓంతేజ, 10వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ బంగారు పతకం సాధించారని తదితరులు అద్వితీయ ప్రదర్శన కనబర్చారని తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్**

**టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సమాచారం అందించాలని పిలుపు**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొని, జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ యంత్రాంగాల బాధ్యత అని భావించకుండా సమాజంలోని వివిధ వర్గాల వారందరూ మాదకద్రవ్యాల నిరోధానికి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మాదకద్ర వ్యాల రవాణా, వినియోగం, వాటితో ముడిపడిన కార్యకలాపాలను గమనిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు కాల్ చేసి కూడా సమాచారం తెలుపవచ్చని సూచించారు. సమాజానికి పెను ప్రమాద కరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేం దుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా నష్టపోతారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్, బోధన్ వంటి పట్టణాలలోనూ క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జనసంచారంతో కూడుకుని ఉండే ప్రదేశాలలో వాల్ రైటింగ్, పెయింటింగ్ ల ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలని అన్నారు. కళాజాత బృందాలచే గ్రామగ్రామాన ప్రదర్శనలు నిర్వహించాలని, సామాజిక మాధ్యమాలు, సినిమా థియేటర్ లలో షార్ట్ ఫిలింలు ప్రదర్శింపజేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతోందని అన్నారు. జిల్లాలో గంజాయి వినియోగం, రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ కఠిన చర్యలు చేపడుతుండడం వల్ల పరిస్థితిలో కొంతవరకు వినియోగం తగ్గిందని తెలిపారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి నిజామాబాద్ మీదుగా మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు గంజాయి రవాణా చేస్తుంటారని, ఈ అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి నిఘా కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను పూర్తిగా నిరోధించేలా అన్ని వర్గాల వారు తోడ్పాటును అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, విద్య శాఖ పరీక్షల నియంత్రణ విభాగం అధికారి విజయభాస్కర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, ఎన్.వై.కే సమన్వయకర్త శైలి బెల్లాల్, కమిటీ సభ్యులైన మానసిక వైద్య నిపుణులు ఏ.విశాల్, బి.కేశవులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి రామ్మోహన్ రావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల క్షేమం కోరే వ్యక్తి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**నవీపేట్ లో ఘనంగా సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు**





**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** ఎల్లప్పుడూ ప్రజల క్షేమం కోరే వ్యక్తి అని, ప్రజల సేవలో ఉండే గొప్ప వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని నవీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. నవీపేట్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేశారు. అనంతరం సఫాయి కార్మికులకు రెయిన్ కోట్ లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల క్షేమం కోరే వ్యక్తి అని, ప్రజల సేవలో ఉండే గొప్ప వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. వ్యక్తిగతంగా కానీ రాజకీయాలలో గాని ఏలాంటి మచ్చలేని నాయకులు సుదర్శన్ రెడ్డి అని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకువచ్చి ఎంతోమంది విద్యార్థుల కలలు నెరవేరే విధంగా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ సంఘం శ్రీను, రాజేంధర్ కుమార్ గౌడ్, భగవన్,యూత్ నాయకులు షేక్ బాబు, మహేంధర్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

## నూతన బాధ్యతలు
## స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్




**నూతనకల్ ఆగస్టు 2నినాదం న్యూస్:** మండలం లోని ఠాణా ఎస్సైగా మహేంద్రనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తామన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం పకడ్బందీగా చేపట్టాలి: మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

**జగిత్యాల, ఆగష్టు 02 (నినాదం న్యూస్):** స్వచ్ఛదనం-పచ్చదనం పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. శుక్రవారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మున్సిపల్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మెప్మా డిఈ, ఏఈ, ఆర్పీ లతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల5 నుంచి ఐదురోజులపాటు నిర్వహించతలపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ సూచించారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి



లక్ష్మణ్, అన్నారు. ఈ నెల 5 నుంచి జగిత్యాల మున్సిపల్ అన్ని వార్డుల్లో కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. 6న తాగునీటిసరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, 7న మురుగు కాలువలు నీటినిలువ ప్రాంతాలను శుభ్రం చేసి గుంతలనుపూడ్చడం, 8నసీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధికుక్కల దాడుల నివారణ చేపట్టడం, 9న డ్రై డే, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయడంవంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించి క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు అమలు జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డి ఈ యాదగిరి, ఏఈ శ్రీనివాస్ గౌడ్ , డి ఎమ్ సి సునీత, టి ఎమ్ సి రజిత, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

### జమ్మికుంట వ్యవసాయ మార్కెట్
## కార్యదర్శిగా మల్లేశం
**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారులు.**





**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా మల్లేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.
గతంలో ఇక్కడ పనిచేసిన గుగులోతు రెడ్డి నాయక్ బదిలీపై నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కు బదిలీ కాగా హుజూర్ నగర్ లో పనిచేసిన మల్లేశం జమ్మికుంటకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రయవిక్రయాలు జరిగేలా చూస్తానని వ్యాపారులకు రైతులకు మార్కెట్ సిబ్బందికి హమాలీ లకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.
కార్యదర్శిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారులు.
జమ్మికుంట మార్కెట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి మల్లేషమును కలిసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ పత్తి మిల్లుల యజమానులు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి మల్లేశమును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బచ్చు భాస్కర్ పట్టణ కాటన్ మిల్లుల యజమానులు ముక్క శ్రీనివాస్ దొడ్డే శ్యాం రవీందర్ పలువురు వ్యాపారులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### జమ్మికుంట తహసిల్దార్‌గా
## రమేష్ బాబు



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట తహసిల్దార్ గా జి రమేష్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన విజయలక్ష్మి మహబూబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లగా కరీంనగర్ జిల్లా గంగాధర మండల ఎమ్మార్వో గా పనిచేసిన రమేష్ బాబు బదిలీపై జమ్మికుంటకు వచ్చారు. శుక్రవారం జమ్మికుంటకు వచ్చిన ఎమ్మార్వో రమేష్ బాబుకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించే స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సిబ్బంది నవీన్ తదితరులు ఉన్నారు.

### జమ్మికుంట పంచాయతీ
## అధికారిగా వెంకటేశ్వర్లు
**మండలంలో భారీగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలు**
**జమ్మికుంట ఎంపీడీవో భీమేష్**



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా పనిచేస్తున్న సతీష్ కుమార్ బదిలీపై హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారని ఇల్లంతకుంట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ గా పనిచే స్తున్న వెంకటేశ్వర్లు జమ్మికుంట ఎంపీడీవో కార్యాల యానికి బదిలీపై వచ్చారని ఎంపీడీవో భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలంలోని 20 గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్య దర్శులు బదిలీపై వివిధ మండలాలకు వెళ్ళగా వివిధ మండలాల్లో పనిచేస్తున్న కార్య దర్శులు 17 మంది జమ్మికుంట మండలానికి వచ్చారని ఆయన తెలిపారు. నగరం నాగారం వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలకు ఇంకా పంచాయతీ కార్యదర్శులు రాలేదని త్వరలోనే వారు కూడా వస్తారని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ప్రజలకు ఏదైనా అసౌకర్యం ఏదైనా అసౌకర్యం కలిగితే నేరుగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.
**ఎంపీఓ సతీష్ కుమార్ కు ఆత్మీయ వీడ్కోలు.**
ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎంపీ ఓ సతీష్ కుమార్ ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో భీమేశ్ మాట్లాడుతూ సతీష్ కుమార్ తన సేవలను అన్ని వర్గాల ప్రజలకు అందించారని తాను ఎక్కడ పనిచేసిన ఇదే ఉత్సాహంతో తన విధి నిర్వహణ కొనసాగించాలని కోరుకుంటూ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం
**జగిత్యాల రూరల్ అంగన్వాడీ సూపర్వైజర్ జుంబర్తి లావణ్య**

**జగిత్యాల, ఆగష్టు 2(నినాదం న్యూస్):** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం బిడ్డ పుట్టిన మొదటి అరగంటలోపు పట్టించే ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా వంటివని జగిత్యాల రూరల్ మండలం అంగన్వాడీ సూపర్వైజర్ జుంబర్తి లావణ్య అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ పీహెచ్ సీ పరిధిలోని చల్ గల్ అంగన్వాడీ కేంద్రం 1 లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేష్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ మండల అంగన్వాడీ సూపర్వైజర్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగు తుందని లావణ్య తెలిపారు. ఈసందర్భంగా లావణ్య మాట్లా డుతూ ముర్రుపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడం తోపాటు శారీరిక,మానసిక వికాసానికి తోడ్పడుతా యన్నారు. తల్లిపాలలో బిడ్డకు కావాల్సిన నీరు, పోషక పదార్థాలు ఉంటా యని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా పట్టించాలని పేర్కొన్నారు. ఏడవ నెల నుండి బిడ్డకు అనుబంధ అనుబంధ ఆహారాన్ని తగిన పోషక విలువలతో తగిన పరిమాణంలో తినిపిస్తూ రెండు సంవత్సరాల వరకు కూడా తల్లిపాలు కొనసాగించాలని ఇలా చేయడం ద్వారా తల్లికి



కూడా ఆరోగ్యరీత్యా మేలు జరుగుతుందని తెలిపారు. గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి ఆరోగ్యపర మైన జాగ్రత్తల గూర్చి వివరించారు. అంగ న్వాడీ కేంద్రం లో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం ద్వారా అందించే భోజనాన్ని గర్భిణీ బాలింతలు తప్పనిసరిగా కేంద్రంలో భుజించి వెళ్లాలని ఇది ఏ రోజుకి ఆ రోజు తల్లికి, బిడ్డకు ఒక ఔషధంలా పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చల్ గల్ సెక్ర టరీ శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ సుజాత, హెల్త్ స్టాఫ్ షామిని, సమ్రీన్ సుల్తా నా, జయప్రద, సఖి కేంద్రం నుండి శారద, గౌతమి,ఆశా కార్య కర్తలు అంగన్వాడీ టీచర్స్ సమ్మక్క, ఖలీదా బేగం, జయశీల, ఉమారాణి, లక్ష్మి అంగన్వాడి ఆయాలు గర్భిణీలు, బాలింతలు ,రెండు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం
**మందకృష్ణ మాదిగ విగ్రహానికి పాలాభిషేకం చేసిన దళిత నేతలు.**

**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దళితులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మాజీ మండల అధ్యక్షుడు దొగ్గల భాస్కర్ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చేసిన పోరాటాలు చిరస్మరణీయం అని భాస్కర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన దళిత నాయకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటం వృధా కాలేదని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత శుక్రవారం జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ కు పూలమాలవేసి మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా చేసిన పోరాటం వృధా కాలేదని భారత అత్యున్నత న్యాయస్థానం మా పోరాటాన్ని గుర్తించి వారికి



న్యాయం చేయాలనే సంకల్పంతో ఎస్సీ వర్గీకరణ పై సంచలనాత్మక తీర్పును ప్రకటించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మండల మాజీ అధ్యక్షులు దొగ్గల భాస్కర్ , బోయిని అంకుష్, ఆసాల సారయ్య, రెంటాల మహేందర్, సిరిపల్లి సమ్మయ్య, బండారి శంకర్ ,పుల్లూరు రాజేష్ ,మచ్చ మొగిలి ,పుల్లూరు రామచంద్రం, కొమ్ము శీను, అల్లకొండ బాబు, కొమ్ము పోచయ్య, పుల్లూరు , దుర్గయ్య పుల్లూరు నర్సయ్య, దొగ్గల పూలమ్మ, పుల్లూరు చిలుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు
**తల్లిపాలతోనే శిశువు కు ఆరోగ్యం: వైద్యులు డాక్టర్ సంధ్య, హిమబిందు**



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్):** తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు. శుక్రవారం మడిపల్లి, శంభునిపల్లి, కోరపల్లి జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రాలలోని అంగన్ వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాలిచ్చే తల్లులకు తల్లిపాల అవశ్యకతను తెలిపారు. శిశువు జన్మించిన నాటి నుండి ఆరు నెలల వరకు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఒకవేళ తల్లిపాలు రానప్పుడు వైద్యులు సూచించిన ఫార్ములా పాలను వాడాలని స్పష్టం చేశారు. తల్లులు సరైన పోషకాహారం తీసుకుంటూ చనుబాల ఉత్పత్తిని పెంచుకోవాలని, ఆరు నెలల తర్వాత ఇతర ఆహార పదార్థాలను శిశువుకు అందిస్తూ తల్లిపాలను సంవత్సరం వరకు కొనసాగించాలని వెల్లడించారు. తల్లిపాలు తాగితేనే శిశు వుకు సరైన పోషణ లభిస్తుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుం దని వివరించారు. శిశువు ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి చనుబాలు ఇవ్వడమే మొదటి ప్రాధాన్యతగా భావించాలని, మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులు, బాలింతలు అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు దరి చేరవని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య, హిమబిందు, మోహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్ వైజర్ అరుణ, సదానందం, అంగన్ వాడీ సూపర్ వైజర్ శిరీష, ఏఎన్ఎం వనజ ,సంధ్య రజిత, మణెమ్మ మంజుల , అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ ఎస్సీ కాలనీ అంగవాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**కరీంనగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ )** కొత్తపల్లి మండలం మల్కాపూర్ ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భవతులకు,బలింతలకు తల్లిపాల ప్రముఖతను తెలియజేశారు,గర్భవతుగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆహారంను పిల్లల పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించటం అలాగే 6



నెలలు వరకు పిల్లల ఆరోగ్యం బరువులు ఈ పిల్లల పెరుగుదల గురించి అంగన్వాడి పిల్లల తల్లులకు వివరించ డమైనది. హరితహారం లో భాగంగా అంగన్ వాడీ ఆవరణంలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంగన్వాడి టీచర్ సుష్మ , ఏఎన్ఎం .సరస్వతి ,అరుణ,ఆశావర్కర్ ,మల్లిక,గర్భవతులు ,బాలింతలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు)లో ఆరోగ్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. సుమారు 330 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు మెడిసిన్స్ ఇచ్చారు. ఇప్పటివరకు మొదటి దశ ఆరోగ్య శిబిరాలు మండలంలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో పూర్తి చేశారు. వర్షాకాలం దృష్ట్యా తరచుగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మహోన్నత, పాఠశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, సూపర్వైజర్ రత్నకుమారి, ఏఎన్ఎం మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్ లో నమూనా ఎన్నికల కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ ):** స్థానిక కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించి, సమాజంలో ఓటుకు ఉన్న పాధాన్యత ను విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని పేర్కొన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వియుయం. ప్రసాద్, రమణ, వినోద్ రావు,హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణను ప్రోత్సహించాలి: జిల్లా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి



**జగిత్యాల, ఆగస్టు 02(నినాదం న్యూస్):** ఇంటింటా ఇన్నోవేటర్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ, గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణ ను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఇన్నోవేషన్ కార్యక్రమంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలకు పరిష్కారం, (ఇన్నోవేషన్) కొత్త పరికరాలు, యంత్రాలు, కొత్త నమూనా విధానాలు తయారుచేసి వాటి ఆవిష్కర్తలు తమ పేరు, ఆవిష్కరణ పేరు, ఫోన్ నెంబరు ఆవిష్కరణ వివరాలను 100 పదాలతో రాసి, ఆవిష్కరణ ఫోటోలు నాలుగు, ఆవిష్కరణ వీడియో రెండు నిమిషాలు 9100678543 వాట్సాప్ నంబర్ కు పంపాలని తెలిపారు. ఆగస్టు 9 2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆవిష్కరణలకు వయసు విద్యతో సంబంధం లేదని, ఉత్తమ ఆవిష్కరణలకు 15వ తేదీన జిల్లా కేంద్రంలో ఎగ్జిబిట్ల ప్రదర్శన, ఎంపికైన ఆవిష్కరణలకు బహుమతులు ఉత్పత్తి మార్కెటింగ్ కు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ ఆవిష్కరణలు మన పరికరాలు ఇల్లు, విద్యాలయాలు, వ్యవసాయం, వంటి ఇతర సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉండాలని ఇప్పటికే ఉన్న వస్తువుల్లో కొన్ని మార్పులు చేసి కొత్త ఆవిష్కరణలు కూడా రూపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జలేందర్, జిల్లా అదనపు కలెక్టర్ గౌత%శీ% రెడ్డి ,డిప్యూటీ సీఈఓ రఘువరన్,డీ ర్ డీవో సంపత్ రావు జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి,మ్ పీ వోలు ,మండల పంచాయతీ అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన కొండగట్టు ఆలయ ఈ ఓ



**జగిత్యాల, ఆగస్టు 02(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కొండగట్టు ఆలయ ఈ.ఓ. రామకృష్ణ శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ను కలెక్టర్ ఛాంబర్ లో కొండగట్టు ఆలయ ఈ.ఓ. రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం కొండగట్టు ఆలయ అర్చకులు కలెక్టర్ ను ఆశీర్వదించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన ఈ.ఓ గా నియామకమైన ఎల్. రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

## అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉంది.
**హౌసింగ్ బోర్డు అభివృద్ధికి నిధులు ఎందుకు ఇవ్వలేదు.**
**హౌసింగ్ బోర్డు మునిగిన పర్వాలేదు కమలాపూర్ బస్టాండ్ కావాలా.?**
**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని ప్రశ్నించిన కౌన్సిలర్ నరేష్ గౌడ్.**



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీలోని ఆరో వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీ వర్షాకాలం వస్తే ముంపునకు గురవుతూ ప్రజలకు కాలనీవాసులకు ఇబ్బందికరంగా ఉందని గతంలో ఎన్నోసార్లు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వద్దకు వెళ్లి వరద కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అడిగితే ఇస్తా చేస్తా అంటూ దాట వేశాదని జమ్మికుంట ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కమలాపూర్ బస్టాండ్ నిర్మాణం కాంప్లెక్స్ కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి 20 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరడం సంతోషంగానే ఉందని ఆయన అన్నారు. కానీ అంతకంటే ముందు వర్షాకాలం వచ్చిం దంటే ఎప్పుడు హౌసింగ్ బోర్డ్ కాలనీ మునుగుతదో తెలవని పరిస్థితుల్లో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతూ ఉండగా దాని అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయలేని ఎమ్మెల్యే ఈ రోజు కమలాపూర్ అభివృద్ధి కొరకు మంత్రిని కలవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. గతంలో హౌసింగ్ బోర్డును సందర్శించిన ఎమ్మెల్యే దుర్గామాత సాక్షిగా వరద కాలువ నిర్మాణా నికి నిధులు మంజూరు చేసి సహకరిస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అత్యంత దయనీయస్థితిలో ఉన్న కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ అని దాని అభివృద్ధిని మరిచిపోయి కమలాపూర్ బస్టాండ్ అభివృద్ధి గురించి నిధులు అడగడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. వరద కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## మృతుల కుటుంబాలకు జివిఆర్ పరామర్శ



**కరీంనగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ ):** మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ మండలం పెద్దూరుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగినేని మల్లేష్ మాతృమూర్తి గంగినేని మల్లమ్మ , శ్రీనివాస్ నగర్ గ్రామంలో బొజ్జ లింగయ్య, మానకొండూర్ గ్రామంలో గొల్ల రాజయ్య కుమారుడు గొల్ల సంతోష్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శాతరాజ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థరైటిస్ నొప్పులకు తక్షణ ఉపశమనం కావాలంటే.. నీళ్లలో దీన్ని చిటికెడు కలిపి తాగితే



కొన్నిసార్లు పాదాలు, వేళ్లు ఉబ్బి, విపరీతమైన నొప్పిని కలిగిస్తాయి. ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. ఇది ఆర్థరైటిస్ నొప్పి కావచ్చు. గతంలో కీళ్లనొప్పులు ఎక్కువగా వృద్ధులకే వచ్చేవి. అయితే ప్రస్తుతం యువత కూడా ఈ సమస్యకు గురవుతున్నారు. సకాలంలో ఈ సమస్యకు చికిత్స తీసుకోకపోతే తీవ్రతరం కావచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. శరీరంలో యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు ఆర్థరైటిస్ నొప్పి తలెత్తుతుంది. కాబట్టి శరీర %జూం% స్థాయిని సమతుల్యం చేయడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆల్కలీన్ ఫుడ్స్ ను డైట్ లో ఉంచుకోవాలి. శరీరంలో యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు, ఆల్కలీన్ స్థాయి తగ్గడం ప్రారంభించినప్పుడు ఆర్థరైటిస్ ప్రమాదం పెరుగుతుంది. అలాగే జీర్ణవ్యవస్థ కూడా క్షీణిస్తుంది. వివిధ శారీరక సమస్యలు మొదలవుతాయి. కాబట్టి ఆల్కలీన్ అధికంగా ఉండే పండ్లను ఆహారంలో ఉంచుకోవాలి. ఆర్థరైటిస్ సమస్యలకు ఆహారంలో యాపిల్స్, చెర్రీస్, పైనాపిల్స్, అవకాడోస్, అరటిపండ్లు, పైనాపిల్స్ వంటి వాటిని ఆహారంలో ఉంచుకోండి. ఆర్థరైటిస్ నొప్పి-వాపు నుంచి ఉపశమనం పొందడంలో పసుపు చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్‌లో నొప్పి, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు కలిపిన నీరు కూడా తాగవచ్చు. ఆర్థరైటిస్ సమస్యలకు అల్లం కూడా బాగా ఉపయోగపడుతుంది. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి.

## మీ పిల్లలు వయస్సుకు తగ్గట్టు
# సరిగా ఎదగడం లేదా?





చాలా మంది పిల్లల్లో వారి వయస్సుకు తగ్గట్టుగా పెరుగుదల ఉండదు. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటారు. ఈ విషయాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. పోషకాహారం-విటమిన్లు కూడా పిల్లలలో ఎత్తు పెరుగుదలతో సంబంధం కలిగి ఉంటాయి. శరీరంలో కొన్ని విటమిన్ల లోపం తలెత్తితే ఎత్తుపై ప్రభావం చూపుతుంది. విటమిన్-సి పిల్లల ఆరోగ్యం, బాడీ బిల్డింగ్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ఎముకలు, కండరాలను నిర్మించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడటమే కాకుండా, పిల్లల ఎత్తును పెంచడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి పిల్లలకు విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాన్ని ఇవ్వాలి. శరీరంలోని ఎముకలు దృఢంగా ఉండాలంటే విటమిన్-డి చాలా అవసరం. ఈ విటమిన్ లోపం వల్ల ఎముకలు బలహీనపడతాయి. ఇక ఎముకలు బలహీనంగా ఉంటే పిల్లల ఎదుగుదల కుంటుపడుతుంది. కాబట్టి పిల్లల డైట్‌లో విటమిన్-డి అధికంగా ఉండే ఆహారాన్ని ఉంచాలి. విటమిన్ డి అధికంగా సూర్యకాంతి ద్వారా అందుతుంది. అందువల్ల, పిల్లలను ఎండలో ఉంచడం, క్రీడలలో పాల్గొననేలా చేయడం చాలా ముఖ్యం. అప్పుడు శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎదుగుదల కూడా చక్కగా ఉంటుంది. ఎముకల అభివృద్ధికి కాల్షియం కూడా అవసరం. పిల్లల శరీరంలో కాల్షియం లోపం ఉంటే, అది ఎత్తును ప్రభావితం చేస్తుంది. ఈ లోపాన్ని భర్తీ చేయడానికి, పిల్లల రోజువారీ ఆహారంలో పాలు, పాల ఉత్పత్తులు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను చేర్చాలి. విటమిన్ 12 శరీర పెరుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, నాడీ వ్యవస్థ సరైన పనితీరును నిర్వ హించడానికి కూడా సహాయపడు తుంది. కాబట్టి ఈ విటమిన్ లోపిస్తే పిల్లలు ఎదగరు. పిల్లల శరీరంలో అన్ని విటమిన్ల స్థాయిలను ఉంచడానికి సమతుల ఆహా రం ఇవ్వడం ముఖ్యం. కాబ ట్టి పిల్లల రోజువారీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, మాంసం, గుడ్లు వంటి తప్పనిసరిగా ఉంచాలి.

అవని

## శాఖాహారుల్లో ప్రొటీన్ లోపం నివారణకు చక్కని మార్గం

### -ఆహారంలో వీటిని తీసుకుంటే సరి!



బలహీనంగా ఉన్నట్లు అనిపిస్తుందా? కొలెస్ట్రాల్, మధుమేహం స్థాయిలు ఎక్కువగా ఉన్నాయా? కీళ్ల-కండరాల నొప్పిని వేధిస్తుందా? ఈ సమస్యలన్నీ ప్రొటీన్, విటమిన్ లోపం వల్ల రావచ్చు. కాబట్టి ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. చాలామంది జంతు ప్రొటీన్లు అంటే చేపలు, మాంసం, గుడ్లు తినేందుకు ఇష్టపడరు. ఇలాంటి వారు శాఖాహారం మాత్రమే తింటుంటారు. వీరి శరీరంలో ప్రొటీన్, విటమిన్ లోపం ఎక్కువగా ఉంటుంది. కానీ శాఖాహారం తినడం ద్వారా కూడా ఈ లోపాన్ని అధిగమించడం సాధ్యమవుతుంది. జంతు ప్రొటీన్‌కు సోయాబీన్ ఉత్తమ ప్రత్యామ్నాయం. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, వివిధ ఖనిజాలు అధికంగా ఉంటాయి. అందుకే సోయాబీన్స్‌ను సూపర్‌ఫుడ్ అని అంటారు. శాకాహారంలో సోయాబీన్స్‌ను చేర్చుకోవడం వల్ల అనేక శారీరక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ రీసెర్చ్ ప్రకారం.. సోయాబీన్స్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సోయాబీన్స్‌లో ప్రొటీన్, విటమిన్ బి, సి, కెతో పాటు కాల్షియం, మెగ్నీషియం, కాపర్, జింక్ అధికంగా ఉంటాయి. సోయాబీన్స్‌లో ఫోలిక్ యాసిడ్ తగినంత మొత్తంలో ఉంటుంది. అందుకే రోజువారీ ఆహారంలో సోయాబీన్స్ తప్పనిసరిగా చేర్చుకోవాలి. విటమిన్-కె ప్రతి ఒక్కరి శరీరానికి చాలా ముఖ్యమైనది. శరీరంలో ఈ విటమిన్ లోపం వల్ల గాయాలైతే రక్తస్రావం ఆగదు. అంటే రక్తం గడ్డకట్టడానికి విటమిన్ కె అవసరం. కాబట్టి మీకు ఈ విటమిన్ లోపం ఉంటే, మీ రోజువారీ ఆహారంలో సోయాబీన్స్ చేర్చుకోవాలి. విటమిన్-సి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు దంతాలు, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో ఇది చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. విటమిన్-సి గాయాలను వేగంగా నయం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. సోయాబీన్స్‌లో ప్రొటీన్, విటమిన్లు, ఖని జాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి బలహీనత నుంచి కండరాల-కీళ్ల నొప్పులను నయం చేయడం వరకు ఎన్నో సమస్యలను నివారి స్తుంది. శాఖాహారం తీసుకునే వారు తప్పనిసరిగా సోయాబీన్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలి.

## వర్షాకాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఫుడ్స్ ఇవే! మిస్ చేయకండి



సిట్రస్ పండ్లలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను అరికడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఎ, ఇ, డి, సి, బి విటమిన్లు, జింక్, సెలీనియం, ఐరన్, కాపర్ తదితర ఖనిజాలు, ఫైటోన్యూట్రియెంట్స్, అమైనో ఆమ్లాలు, ఫ్యాటీ ఆమ్లాలు కీలక పాత్ర పోషిస్తాయి. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇమ్యూనిటీ సిస్టమ్స్ ను బలంగా మార్చుతుంది. వంటింట్లో వాడే పసుపు ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పసుపులో యాంటి సెప్టిక్, కర్కు మిన్ అనే పోషకాలు ఎక్కువ. వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు చెక్ పెట్టాలంటే పసుపు






పాలు అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు నిపుణులు. పాలల్లో పసుపు కలిపి తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లో కఫం కరిగిపోయి శ్వాస తీసుకోవడం తేలికవుతుంది. యాంటీ యాక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా గల పసుపు తల నొప్పి నుంచి రిలీఫ్ కలిగిస్తుంది. బచ్చలికూరలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పుంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. బచ్చలి కూరలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. బచ్చలి కూరలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల దీర్ఘకాలిక రోగాల నుంచి విముక్తి కలుగుతుంది. అధిక



రక్తపోటు ఉన్నవాళ్లకు మంచిది. ఇందులో సెలీనియం, నియాసిన్, ఒమేగా 3 ఉంటాయి. ఊపిరి తిత్తులకు మంచిది. ఇందులో ఉండే, సాఫోనిన్ అనే పదార్థం క్యాన్సర్ భారిన పడకుండా చేస్తుంది. కాకరకాయలోని యాంటీబాక్టీరియల్ లక్షణాలు సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుతాయి. కాకరకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నాయి. దీంతో వాపులు తగ్గుతాయి. డయాబెటిస్‌లో ప్రయోజనకరమైనది. జీర్ణక్రియకు ఉత్తమం. బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. లివర్ కు మేలు చేస్తుంది. చర్మ సమస్యలు దూరం చేస్తుంది. కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అల్లంలోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు శ్వాససంబంధ సమస్యలను దూరం చేస్తాయి. వెల్లుల్లిలోని యాంటీవైరల్ లక్షణాలు జలుబు, ఇన్‌ఫెక్షన్లను అడ్డుకుంటుంది. అల్లం, వెల్లుల్లిలోని యాంటీఆక్సిడెంట్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు వ్యాధులను నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి. మీరు అల్లం, వెల్లుల్లిని సూప్‌లో, వంటల్లో, టీలా చేసుకుని తీసుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెరుగుతుంది. వెల్లుల్లి, అల్లంలో అనేక ఔషధ గుణాలు క్యాన్సర్‌తో పోరాడుతాయి. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, అధిక చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. అల్లం, వెల్లుల్లి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మానసిక ఆరోగ్యం..

మార్కెట్

## రూ. 89,600 విలువైన యాపిల్ ఐఫోన్ 15 ప్లస్.. కేవలం రూ. 16,730కే



ప్రపంచంలోనే ట్రెండీ ఫోన్ ఏదైనా ఉంది అంటే మొదటిగా గుర్తొచ్చేది యాపిల్ ఐఫోన్. దీనిని వినియోగించడం ఓ స్టేటస్ సింబల్ గా కూడా చాలా మంది ఫీల్ అవుతుంటారు. సాధారణంగా ఈ ఐఫోన్ సిరీస్ ఫోన్లు కాస్త ప్రీమియం ధరలోనే ఉంటాయి. అయితే యాపిల్ ఐఫోన్ 15 ప్లస్ ఫోన్ ను మీరు అతి తక్కువ ధరకే కొనుగోలు చేసే అవకాశం ఇప్పుడు అమెజాన్ కల్పిస్తోంది. సాధారణంగా ఈ ఫోన్ ధర రూ. 89,600 కాగా.. దీనిని ఇప్పుడు కేవలం రూ. 16, 730కే దక్కించుకునే అవకాశాన్ని అమెజాన్ ప్లాట్ ఫారం కల్పిస్తోంది. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..

**యాపిల్ ఐఫోన్ 15 ప్లస్ ఆఫర్ ఇలా..**

ఈ ఫోన్ 2023లో విడుదలైంది. బ్లాక్ కలర్లో 128జీబీ స్టోరేజ్ సామర్థ్యంతో ఉంటుంది. ఈ హై క్వాలిటీ స్మార్ట్ ఫోన్ ను చాలా చీప్ గా దక్కించుకునే అవకాశాన్ని అమెజాన్ కల్పిస్తోంది. వాస్తవానికి ఈ ఫోన్ ధర రూ. 89,600 కాగా, దీనిపై అమెజాన్ 9శాతం ధరను తగ్గించింది. అంటే రూ. 81,900కి అందిస్తోంది. అయితే అంతకు మించే మీరు డబ్బును ఆదా చేసుకునే అవకాశాన్ని అమెజాన్ అందిస్తోంది. ఏకంగా రూ. 58,700లను తగ్గించుకునే అవకాశాన్ని ఇస్తోంది. అదెలా అంటే మీ పాత ఐఫోన్ ను ఎక్స్‌చేంజ్ చేస్తే ఈ తగ్గింపు లభిస్తుంది. అంతేకాక అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా మరో రూ. 6,470 తగ్గింపు లభిస్తుంది. మొత్తం మీద ఈ ఆఫర్లను కలుపుకుని యాపిల్ ఐఫోన్ 15 ప్లస్ ఫోన్ ని మీరు రూ. 16,730కే కొనుగోలు చేయొచ్చు.


**ఐఫోన్ 15 ప్లస్ స్పెసిఫికేషన్లు...**

డిస్ ప్లే.. ఐఫోన్ 15 ప్లస్ లో 6.7 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్ డీఆర్ డిస్ ప్లే ఉంటుంది. దీనిలో ప్రొమోషన్ టెక్నాలజీ, 120హెర్జ్ రిఫ్రెష్ రేట్ ఉంటుంది. వీటి సాయంతో మంచి విజువల్ ఎక్స్ పీరియన్స్ వస్తుంది. ప్రాసెసర్.. దీనిలో సరికొత్త ఏ16 బయోనిక్ చిప్ ఉంటుంది. దీని సాయంతో అధిక పనితీరు, ఎఫిషియన్సీని అందిస్తుంది. మల్టీ టాస్కింగ్ కు ఇది బాగా ఉపకరిస్తుంది. కెమెరా.. ఈ ఫోన్లో వెనుక వైపు 48ఎంపీ ప్రధాన సెన్సార్ ఉంటుంది. ఇది తక్కువ కాంతి ఉన్న సమయంలో కూడా మంచి ఫోటో, వీడియో క్వాలిటీని అందిస్తోంది. అల్ట్రా వైడ్, టెలిఫొటో కెమెరాలు కూడా అందుబాటులో ఉంటుంది. బ్యాటరీ సామర్థ్యం.. ఐఫోన్ 15 ప్లస్ లోని అత్యధిక సామర్థ్యం కలిగిపోయిన బ్యాటరీ ఉంటుంది. లాంగ్ లాస్టింగ్ బ్యాటరీ ఉంటుంది. డిస్ ప్లే లోనే ఫింగర్ ప్రింట్ సెన్సార్ ఉంటుంది. యూఎస్బీ సీ పోర్టు అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది.

## బొప్పాయి సాగుతో
# రూ.15 లక్షల వరకు ఆదాయం

నేటి రోజుల్లో చాలా మంది ప్రతిరోజూ వ్యాపారం చేయడం గురించి ఆలోస్తుంటారు. ప్రధాని మోదీ స్టార్టప్ ఇండియా మిషన్ రోజురోజుకూ కొత్త ఊపందుకుంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు కూడా వ్యాపారం చేయాలని ఆలోచిస్తున్నట్లయితే ఈ వివరాలు ఉపయోగకరంగా ఉండవచ్చు. ఈ వ్యాపారంలో రూ. 15 లక్షల వరకు సంపాదించగల వ్యాపార ఆలోచన గురించి తెలుసుకుందాం. బొప్పాయిని ముడి, పండిన రూపంలో ఉపయోగిస్తారు. అయితే పచ్చి బొప్పాయి నుండి కూరగాయలను తయారు చేస్తారు. విటమిన్ ఎ, విటమిన్ సి పుష్కలంగా ఉండే బొప్పాయిలో చాలా రకాలు ఉన్నాయి. ఇందులో స్థానిక (దేశీయ) రకాలు అలాగే విదేశీ రకాలు ఉన్నాయి. బొప్పాయి పండించే ముందు కొన్ని ప్రధాన రకాలను తెలుసుకోవడం అవసరం.

**పూసా నన్హా:** ఈ రకం 1983 సంవత్సరంలో అభివృద్ధి చేశారు. ఒక మొక్క 25 నుండి 30 కిలోల బొప్పాయి పండ్లను ఇస్తుంది. దీని పండ్లు చిన్నవి, మధ్యస్థ పరిమాణంలో ఉంటాయి. మొక్కల ఎత్తు సుమారు 120 సెంటీమీటర్లు. మొక్కల ఎత్తు భూమి ఉపరితలం నుండి 30 సెం.మీ ఎత్తులో ఉన్నప్పుడు అవి ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తాయి.



**పూసా జెయింట్:** ఇది 1981 సంవత్సరంలో అభివృద్ధి చేయబడింది. దీని పండ్లు పెద్ద పరిమాణంలో ఉంటాయి. ఇది కూరగాయల తయారీకి అనువైన రకం. ఒక మొక్క 30-35 కిలోల పండ్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ జాతి మొక్కలు 92 సెంటీమీటర్ల ఎత్తుకు చేరుకున్నప్పుడు, అవి ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తాయి.

**పూసా రుచికరమైన:** ఇది 1986 సంవత్సరంలో అభివృద్ధి జరిగింది. ఒక మొక్క 40 నుండి 45 కిలోల బొప్పాయిని ఉత్పత్తి చేస్తుంది. రుచికరమైన పండ్లతో ఈ రకమైన మొక్కల ఎత్తు 216 సెంటీమీటర్లు. మొక్కల ఎత్తు 80 సెం.మీ ఉన్నప్పుడు, మొక్కలు ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తాయి.

**సూర్య:** హైబ్రిడ్ రకాల్లో ఇది ప్రధానమైనది. ఒక పండు బరువు 500 నుండి 700 గ్రాముల వరకు ఉంటుంది. పండ్ల నిల్వ సామర్థ్యం బాగుంది. ఒక మొక్కకు పండ్ల దిగుబడి 55-56 కిలోలు.

**రెడ్ లేడీ 786:** ఇది హైబ్రిడ్ రకాల్లో చేర్చారు. ఈ రకం అతిపెద్ద ప్రత్యేకత ఏమిటంటే, ఒకే మొక్కలో మగ, ఆడ పువ్వులు పెరుగుతాయి. దీని కారణంగా ప్రతి మొక్క నుండి పండ్లు లభిస్తాయి. మొక్కలు నాటిన 9 నెలల తర్వాత మాత్రమే ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తాయి. ఇతర రకాలతో పోలిస్తే ఈ రకం పండ్ల నిల్వ సామర్థ్యం ఎక్కువ. ఈ జాతి భారతదేశం అంతటా విజయవంతంగా సాగు చేయబడుతోంది. ఈ వెరైటీని నో యువర్ సీడ్స్ అనే కంపెనీ ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేస్తోంది.

**ఇది కూడా :**

ముఖేష్ అంబానీ ఎలాంటి ఆహారం తీసుకుంటారో తెలుసా? ఆసక్తికరమైన లైఫ్‌స్టైల్!

**సంపాదన ఎంత ఉంటుంది?**

మీరు వివిధ రకాల బొప్పాయి పండ్లతో వ్యాపారం చేయడం సులభతరం కావడానికి కొన్ని గణనలను అర్థం చేసుకుందాం. బొప్పాయి తోటల పెంపకానికి కనీసం 25 దశాంశాలు, గరిష్టంగా 2 హెక్టార్ల భూమి అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఎకరాకు వెయ్యి మొక్కలు నాటేందుకు దాదాపు రూ.6500 మూలధనం కావాలి. అదే సమయంలో ప్రతి సంవత్సరం ఈ వ్యవసాయం ద్వారా రైతులకు ఎకరాకు రూ.12 నుండి 15 లక్షల ఆదాయం వస్తుంది. రెండేళ్ల వరకు ఆ పంటను సాగు చేస్తూ ఆదాయాన్ని పొందవచ్చు.

## ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలో టాప్ 5 దేశాలు ఇవే

### భారత్ ఎక్కడ ఉందో తెలుసా?

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా మొదటి స్థానంలో, చైనా 2వ స్థానంలో, జపాన్ 3వ స్థానంలో నిలిచాయి. కానీ ఆర్థిక మందగమనం కారణంగా జపాన్ 3వ స్థానం నుంచి పడిపోయింది. ఈ సందర్భంలో జపాన్ ప్రస్తుతం ఏ స్థానంలో ఉంది? భారతదేశం ఎక్కడ ఉందో చూద్దాం. మొదటి స్థానం: ప్రపంచంలో అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో యునైటెడ్ స్టేట్స్ మొదటి స్థానంలో ఉంది. దీని ప్రకారం, యునైటెడ్ స్టేట్స్ జీడీపీ 27,974 2వ స్థానం: ప్రపంచంలో



అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో చైనా 2వ స్థానంలో ఉంది. దీని ప్రకారం చైనా జీడీపీ 18,566.3వ స్థానం: ప్రపంచంలో అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో జపాన్ 3వ స్థానంలో ఉండేది. అయితే జపాన్ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో ఉండగా జర్మనీ 3వ స్థానంలో నిలిచింది. దీని ప్రకారం, జర్మనీ జీడీపీ 4,730 4వ స్థానం: ప్రపంచంలోనే అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో 3వ స్థానంలో ఉన్న జపాన్ ఇప్పుడు 4వ స్థానానికి పడిపోయింది. దీని ప్రకారం జపాన్ జీడీపీ 4,291 . 5వ స్థానం: ప్రపంచంలో అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో భారత్ 5వ స్థానంలో ఉంది. దీని ప్రకారం.. భారతదేశ జిడిపి %ఖూణ% 4,112 వద్ద ఉంది.

## 14 నెలలు గడిచినా ఇంకా గూటికి రాని రూ2000 నోట్లు.. మార్కెట్లో ఇంకా ఎన్ని ఉన్నాయో తెలుసా?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2,000 నోట్లను రద్దు చేసి 14 నెలలు దాటింది. ఇప్పటికీ రూ.7409 కోట్ల విలువైన రెండు వేల నోట్లు బ్యాంకుకు చేరలేదు. 2000 నోట్లు బ్యాంకింగ్ వ్యవస్థకు చేరలేదు. 2000 నోట్లను ఆర్బీఐ నిషేధించింది. ఆ తర్వాత ఈ 2000 రూపాయల నోట్లను బ్యాంకుకు తిరిగి ఇవ్వడానికి గడువు విధించారు. కానీ 97.92 శాతం నోట్లు బ్యాంకుకు తిరిగి వచ్చాయి. అయితే 2.08 శాతం నోట్లు ఇంకా బ్యాంకుకు చేరలేదని ఆర్బీఐ వర్గాలు తెలిపాయి. 2023 మే 19న చలామణిలో ఉన్న రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆ రోజు రూ.3.56 లక్షల కోట్ల విలువైన 2000 నోట్లు చలామణిలో ఉన్నాయి. జూలై 31, 2024 నాటికి చాలా మంది ఈ నోట్లను తమ బ్యాంకుల్లో డిపాజిట్ చేశారు. దీని ద్వారా చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లను రూ.7409 కోట్లకు తగ్గించారు. అంటే చెలామణిలో ఉన్న 97.92 శాతం నోట్లు ఆర్బీఐకి తిరిగి వచ్చాయి. మొత్తం రూ.3.48 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చాయి. అయితే చెలామణిలో ఉన్న మొత్తం నోట్లలో 2.08 శాతం ఇప్పటికీ బ్యాంకుకు తిరిగి రాలేదు.

**మీరు ఇప్పటికీ రూ. 2000 నోట్లను డిపాజిట్ చేయవచ్చు:**

2000 రూపాయల నోట్లు ఇప్పటికీ వ్యక్తులు లేదా సంస్థల నుండి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అధీకృత కార్యాలయాలలో స్వీకరిస్తున్నారు. ఈ నోట్లను నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. ఆర్‌బీఐ ప్రకటించిన కార్యాలయాలకు చాలా మంది రూ.2000 నోట్లను ఇండియా పోస్ట్ ద్వారా తమ బ్యాంకు ఖాతాలకు పంపుతున్నారు. 2000 నోట్లను తిరిగి ఇవ్వడానికి ఆర్బీఐ జారీ చేసిన బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. 2000 రూపాయల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధంగా ఉన్నాయి. వాటిని మీ బ్యాంకు ఖాతాలో జమ చేయవచ్చు.

**ఈ 19 కార్యాలయాల్లో నోట్లను డిపాజిట్ చేయాలని ఆదేశాలు:**

అక్టోబర్ 8, 2023 తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశవ్యాప్తంగా హైదరాబాద్, అహ్మదాబాద్, బేలాపూర్, బెంగుళూరు, భువనేశ్వర్, భోపాల్, చెన్నై, చండీగఢ్, గౌహతి, జమ్మూ, జైపూర్, కోల్‌కతా, కాన్పూర్, ముంబై, లక్నో, పాట్నా, నాగ్‌పూర్, తిరువనంతపురం, న్యూఢిల్లీలోని కార్యాలయాల్లో డిపాజిట్లు చేయవచ్చు.



## తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

### -ఏసిడిపిఓ సంపత్‌కుమారి



**సుల్తానాబాద్, ఆగస్ట్ 02 (నినాదం న్యూస్):**
తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలు గుతుందని తద్వారా శిశువులకు జన్మనిచ్చిన త ల్లులు ముర్రుపాలు తప్పనిసరి శిశువులకు తా గించాలని పెద్దపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసీడీపీఓ సంపత్ కుమారి సూచించారు.శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యాదవనగర్ 5వ అంగన్వాడి కేంద్రం లో అంగన్వాడి టీచర్ అరు ణ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘ నంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ము ఖ్య అతిథిగా హాజరైన ఏసీడీపీవో సంపత్ కు మారి మాట్లాడుతూ శిశువుకు జన్మనిచ్చిన తల్లి వెంటనే ముర్రిపాలు తాగించాలని తద్వారా అ నేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అ న్నారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ అ య్యే పోషక ఆహారాలను తల్లులు,పిల్లలు విని యోగించుకో వాలని అన్నారు.పిల్లలను అంగ న్వాడీ కేం ద్రాల్లో చేర్పించాలని ఎసిడిపిఓ సంప త్ కుమారీ అన్నారు.అనంతరం పిల్లలకు అక్షరా భ్యాసాన్ని చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజ ర్లు రాజేశ్వరి,స్వరూప,ఏఎన్ఎం సర స్వతి,అంగన్వాడి టీచర్లు స్వర్ణ,భార్గవి,సునీత, మేఘమాల,సరోజినీ దేవి,శ్రీలత,హరిప్రియ,వి నోద, సుభాషిని,అంజమ్మలతో పాటు ఆశాకా ర్యకర్తలు,తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొ న్నారు.

## బదిలీపై వెళ్తున్న చిన్నకల్వల గ్రామ ప్రత్యేక అధికారికి ఘన సన్మానం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 02 (నినాదం న్యూస్):**
గత 12 సంవత్సరాల నుండి సుల్తానాబాద్ మం డలంలోని చిన్నకల్వల వెటర్నరీ పరిధిలోని చి న్నకల్వల,నారాయణపూర్,కొదురుపాక,దేవుని పల్లి,రెబ్బల్ దేవ్ పల్లి,చిన్నబొంకూర్,మియాపూ ర్ గ్రామాల లోఅత్యున్నతమైన సేవలందించి,ఈ గ్రామా ల్లోని రైతులకు అన్ని రంగాల్లో సముచిత మైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ప శు సంరక్షణ విధానాన్ని బలపరుస్తూ,అలాగే చి న్నకల్వల గ్రామానికి రెండు పర్యాయాలుగా గ్రా మ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించి, గ్రామం లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రా మాన్ని స్వచ్ఛ పరిశుభ్రతే లక్ష్యంగా ముందుకు సాగిస్తూ,గ్రామ ప్రజల సహకారంతో ఎప్పటికప్పు డు సమస్యలు పరిష్కరిస్తూ,కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లి గ్రామానికి బదిలీపై వె ళ్తున్న చిన్నకల్వల వెటర్నరీ అధికారి( గ్రామ ప్ర త్యేక అధికారి)డాక్టర్ శైలజకు గ్రామ ప్రజలు ఘ నంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు,సుల్తానాబాద్ మండల అధికారి రఘుపతి రెడ్డి,నూతన చిన్నకల్వల వె టర్నరీ అధికారి కుమారస్వామి,పాక్స్ సీఈవో ర మేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రణధీర్, తా జా మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్, బీఆ ర్ఎస్వి యువ నాయకులు గుర్రం సాయి వంశీ, వెటర్నరీ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రా మ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో తల్లి పాల వారోత్సవాలు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 02 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆ సుపత్రిలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో త ల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ క విత హాజరై,మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లోని బాలింతలకు తల్లి పాలు తమ బిడ్డలకి శ్రీ రామరక్ష అని,ప్రసవించిన అరగంటలోపు ముర్రు పాలు పట్టించాలని,అవి పిల్లల రోగ నిరోదకశక్తి ని పెంచుతుంది అని తెలిపారు.ఆరు నెలల వర కు తల్లి పాలే పట్టించాలని,తర్వాత అదనపు ఆ హారం పెట్టాలని చెప్పారు.డబ్బాపాలు ఆరో గ్యా నికీ హానికారమని,ఆరు నెలల వరకు నీరు,తేనే వంటి ఏ పానీయం పెట్టకుడదని వివరించారు. అనంతరం బాలింతలకు పండ్లు పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ సంపద కుమా రి,సూపర్వైజర్స్ స్వరూప,రాజేశ్వరి,అంగ న్వాడీ టీచర్స్ శ్రీలత,అరుణ,అంజలి,వినోద,సునీత, స్వాతి,హరిప్రియ,స్వర్ణ,భూలక్ష్మి,సరోజ,పద్మ, మేఘాలయ,అంజలి,సుభాషిని,భార్గవి, సునీత తోపాటు బాలింతలు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్‌ను సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

**మంథని టౌన్ ఆగస్టు 02 (నినాదం న్యూస్):**




మంథని మున్సిపల్ పరిధిలోని బోయినపేటలో ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డిని, మున్సిపల్ పాలకవర్గ సభ్యులను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో సన్మానిం చి సత్కరించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు పలు సమస్యల పైన ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె సానుకూలంగా స్పందిస్తూ ముదిరాజ్ సంఘం నాయకుల సమస్యలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్తానని సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు .దీంతో ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ పాలకవర్గం సభ్యులు గుండా విజయలక్ష్మి పాపారావు,నక్క నాగేంద్ర శంకర్,వేముల లక్ష్మి సమ్మయ్య, కయితీ సమ్మయ్య. అధ్యక్షులు సబ్బని సమ్మయ్య, పోలు కనక రాజు,పోలు శివ, గుండా రాజు, పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఈ నెల 5నుంచి 9వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణ
- కలెక్టర్ కోయ శ్రీహర్ష





**పెద్దపల్లిప్రతినిధి, ఆగస్టు02( నినాదం):**
జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.కలెక్టరేట్లో శుక్రవారం స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు5నుంచి9వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించను న్నట్లు చెప్పారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం,మురికి కాల్వలను, నీటినిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని, ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లోసెగ్రిగేషన్ షెడ్ , డంపింగ్ యార్డ్ లను వినియోగంలోకి తీసుకు రావాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను అదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు , మార్కెట్లను ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ భవనాలను తొలగిం చాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ దానం పచ్చదనంలో ప్రజలను అధిక సంఖ్యలో భాగస్వాములను చేయాలన్నారు. అవసరమైన చోట శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తాగు నీటి నాణ్యత పరీక్షలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రోడ్ల గుంతలను పూడ్చి వేయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటిం టికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశిం చారు. దోమల నియంత్రణ కోసం పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మంథని టౌన్ ఆగస్టు 02 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్రప్రభుత్వంప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్ ఏరియా, 10వ , 11వ వార్డులలో నీరు నిల్వ ఉన్న కూలర్స్, కూండీలలో నీరును తొలగించి, అవసరమగు ప్రదేశాలలో అయిల్ బాల్స్ మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.అనంతరంప్రజలందరూ సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యానికి కాపాడుకోవాలని నిల్వ ఉన్న నీరు వల్ల కలిగే ప్రమాదాలపట్ల ప్రజలకు అవగాహనకల్పించారు.ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండిసౌకర్యాలుకల్పించడమే మా ధ్యేయంగాముందుకువెళ్తున్నామని ఆమెతెలిపారు.అలాగే స్థానిక బీసీ హాస్టల్సదుపాయాలనుపరిశీలించి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికె రవి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ,వార్డ్ ఆఫీసర్ స్ పాల్గొన్నారు.

## ప్రవచనకర్త పాలెపు చంద్రశేఖర్ శర్మకి సన్మానం



**మంథని టౌన్ ఆగస్టు 02 (నినాదం న్యూస్) :**
మంథని పట్టణంలోనిశ్రీలక్ష్మీనారాయణ స్వామిదేవాలయంలో జరుగుతున్న కాశీఖండము పురాణ ప్రవచనం సందర్భంగా పాలెం చంద్రశేఖర శర్మనివిశ్వహిందూ పరిషత్ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగాసన్మానించారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ పురాణ ప్రవచనాలు కేవలం పెద్దలకే కాకుండా పిల్లలకు యువతరానికి బోధించాలని వారిని కూడా ఈ యొక్క కార్యక్రమాలకు వారి బంధువుల ద్వారా ఆహ్వానించాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ,ధర్మ జాగరణ నాయకులు కనుకుంట్ల స్వామి, మేడగొని రాజమౌళి గౌడ్, అవధాని మోహన్ శర్మ, వెంకటేష్, తూర్పాటి రాము ,ఆంజనేయులు, రామడు గుమారుతి,నరేందర్,సంతోష్ , పాల్గొన్నారు.

# మాదిగల త్యాగఫలమే వర్గీకరణ

**సుల్తానాబాద్, ఆగస్ట్ 02 (నినాదం న్యూస్):**
సుప్రీంకోర్టులో మాదిగల వర్గీకరణ పై సానుకూ లంగా తీర్పుఇవ్వడం పట్ల సుల్తానాబాద్ మండ లం నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో నా యకులుఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నా రు.ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీ నుండి వ ర్షంలో సైతం డబ్బు చప్పులతో అంబేద్కర్ విగ్ర హం కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్క ర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరు పుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ ఏళ్ల పోరాటం మాదిగల కళ నేటికీ సహకారం అయిందని హ ర్షం వ్యక్తం చేశారు గత 30 సంవత్సరాలుగా ఇ టువంటి తీర్పు కోసం మాదిగ సంఘాలు నాయ కులు ఎన్నో త్యాగాలను చేశారని,సుప్రీంకోర్టు ఎ స్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభు త్వాలకు అధికారం కలిపిస్తూ సుప్రీంకోర్టు ఆదే శాలు జారీ చేయడం అందులో భాగంగా తెలం గాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వర్గీకర ణకు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలపడం తెలంగాణలో వెంటనే అమలు చేస్తా మని హామీ ఇవ్వడం పట్ల సంతోషకరమని తెలి యజేశారు. అంబేద్కర్ కాలనీ యువకులు కల్లె పల్లి దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో నారాయణపూర్ మాజీ ఎంపిటిసి మం డల రమేష్,అన్నమనేని కొండాల్ రావు, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిగేటి



సధి,వర్ధినేని సాగర్ రావు,గాజుల శ్రీకాంత్,ప్రభాకర్ యాద వ్,మారేడు గొండ సధి,బాలసాని వెంకటేష్, కు మార్ యాదవ్,కుమారస్వామి,పొన్నం రవి, తడి గొప్పుల నరేష్ అంబెడ్కర్ కాలని పెద్దలు యువ కులు గాలిపల్లి రాజమల్లు,కల్లెపల్లి శంకర్, కల్లె పల్లి చంద్రయ్య, కల్లెపల్లి రాజయ్య, వడ్లూరి పృ ద్వి,కల్లెపల్లి శ్రావణ్, పూసాల కిషోర్,వడ్లూరి మ హేష్, దుర్గారాజ్ రాయమల్లు, స్వామి, వడ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రి కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి



**బెల్లంపల్లి ఆగస్టు 2 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి సింగరేణి డివిజన్ కు తలమానికమైన స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిని కాపాడాలని సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ సమితి నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనతో వారు మాట్లాడుతు 40సంవత్సరాలుగా ఎంతోమంది కార్మికులకు,కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మికేతరులకు సేవలందించి బెల్లంపల్లి కే గుర్తింపు తీసుకువచ్చిన ఆసుపత్రిని కాపాడే దిశగా కృషి చేయాలని, ఆసుపత్రిని ఎత్తివేసే దిశగా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని అపోహలను తొలగిపోయేలా కృషి చేయాలని ఆయనను కోరారు.ఈ ప్రాంత కార్మికులు,కుటుంబ సభ్యులకు,పదవి విరమణ చేసిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ఆసుపత్రికి పూర్వవైభవం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు చిప్ప నరసయ్య,రాజమౌళి,జయరాం యాదవ్,మణిరాం సింగ్,రత్నం ఐలయ్య,దాగం మల్లేష్,నిరటి రాజన్న ఉన్నారు.

# తల్లిపాలే శిశువులకు శ్రీరామరక్ష

- మాతా శిశు సంరక్షణకేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు02( నినాదం):**
తల్లిపాలే శిశువులకు శ్రీరామరక్ష అని డిప్యూటీ డీఎంహెచ్వో అన్న ప్రసన్న అన్నారు. పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ అధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ఆవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ అన్న ప్రసన్న మాట్లాడుతూ గర్భిణీలుప్రసవించిన అరగంట లోపు శిశువులకు ముర్రు పాలు పట్టించాలన్నారు. వీటివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలన్నారు. తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలన్నారు.డబ్బా పాలు పెట్టవద్దని,ఆరు నెలల వరకు నీరు,తేనే వంటి ఏ పానీయం తాగించకూడదని వివరించారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలన్నారు. పప్పు ధాన్యాలు,మాంస క్రుత్తులు ఎక్కువగా



తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సూపర్ వైజర్ ఉమా, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీడీపీఓ కవిత,సీహెచ్ఓ దయామణి, ఎస్వో సాలమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ ప్రేమలత, డీహెచ్ఈడబ్ల్యూకోఆర్డీనేటర్ అరుణ, సఖి కోఆర్డీనేటర్ స్వప్న పాల్గొన్నారు.

## నూతన కూరగాయల మార్కెట్ గదుల లబ్ధిదారుల జాబితా సిద్ధం



**బెల్లంపల్లి ఆగస్టు 2 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కులశ్వేత అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కూరగాయల మార్కెట్ సమీక్షా సమావేశలో ఎమ్మెల్యే గడ్డం వినోద్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు పాల్గొన్నారు.ఈ సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతు108గదులకు గాను సీనియార్టీ ప్రకారం 54మందికీ గదులు ఫైనల్ చేశామని,మిగతా 54గదులను సంబంధిత లబ్ధిదారులకు లక్కీ డ్రా ద్వారా గదులు కేటాయిస్తామని తెలిపారు.మిగిలిన కూరగాయల వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయంగా లబ్ది చేకూరుస్తామన్నారు.ఆగస్టు15న మార్కెట్ గదుల లబ్ధిదారులకు అందుబాటులో ఉన్న మంత్రి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.అదేవిధంగా బెల్లంపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లతో మాట్లాడి నిధులు సమీకరించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02(నినాదం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో సుమారుగా 20వేల మంది వి ఓ ఏ లు గత 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని,వీరంతా చాలీచాలని వేతనాలతో పని చేస్తూ కుటుంబ పోషణ కష్టమైనప్పటికీ మహిళ సంఘాలను,బృందాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు, శుక్రవారం రోజున రెబ్బెన మండలంలోని వి ఓ ఏ,లు ఏ.ఐ.టి. యు.సీ లో చేరారు, ఈ సందర్భంగా ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ వి ఓ ఏ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు దాటిన వి ఓ ఏ ల బ్రతుకు ఏమాత్రం మారడం లేదని అన్నారు, వీళ్లకు సెర్ప్ నుండి కేవలం 5000 రూపాయల గౌరవించడం మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు, ఈ గౌరవ వేతనంతో కుటుంబ పోషణ కష్టం అవుతుందని అన్నారు వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి వివో ఏకు 10 లక్షల సాధారణ భీమాసౌకర్యం,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి నెల రెగ్యులర్గా వేతనాలు వ్యక్తిగత ఖాతాల ద్వారా ఇవ్వాలని వివోఏ కువేతనాలు గ్రేడింగ్ తో సంబంధం లేకుండా



చెల్లించాలని అర్హులైన వారిని సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి వివో ఏ కు ల్యాప్ టాప్ సౌకర్యం కల్పించాలని,జీవో నెంబర్ 58 సవరించాలని,రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలని, మహిళలకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఎన్ హెచ్ జి/వివో లైవ్ మీటింగ్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వి ఓ ఏ లను ఉద్యోగులుగా గుర్తించి ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బోగే ఉపేందర్ అన్నారు. వి ఓల ఉద్యోగుల సంఘం(ఏఐటియుసి) రెబ్బెన మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.విఏ ఓ యూనియన్ (ఏ ఐ టి యు సీ) రెబ్బెన మండల కమిటీ గౌరవ అధ్యక్షుడు.లింగన్న అధ్యక్షుడుగా గజెల్లి భీమేష్,ఉపాధ్యక్షుడుగా తిరుపతి, నసీమ,ప్రధాన కార్యదర్శి గా మైలారపు శ్రీనివాస్,సహాయ కార్యదర్శి డి రవి,కృష్ణ కోశాధికారిగా రజిత కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం | తెలంగాణ
3.8.2024
www.ninadam.co.in

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

### మంథని సిఐ రాజు గౌడ్



**మంథని ఆగస్టు2 (నినాదం న్యూస్):** చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని మంథని సిఐ రాజు గౌడ్ సూచించారు. శుక్రవారం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో రామగిరి ఎస్సై సందీప్ కుమార్, ముత్తారం ఎస్సై మధుసూదన్ ఆధ్వర్యంలో మంథని సర్కిల్ లోని పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు . ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగ తులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహ నాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేశారు. గ్రామంలోని యువత గంజాయి మత్తు పదార్థాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్ధాల గురించి వివరించారు. గంజాయి మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరా లను పోలీసు వారికి చేరవేయా లన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని సూచించారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన వారి పైన చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 కు డయల్ చేయాలన్నారు.

**వాహనాల తనిఖీ...** మంథని పాత పెట్రోల్ పంపు వద్ద మంథని సీఐ రాజు గౌడ్ వాహనాలు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా హెల్మెట్ , సరైన పత్రాలు లేని వాహనాలపై చలాన్ విధించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేశారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు



**జమ్మికుంట ఆగస్టు 2 (నినాదం న్యూస్):** కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన సమ్మయ్య (65) సింగరేణి ఎంప్లాయ్ గా పనిచేసి రిటైర్ అయి ఇంటి దగ్గరే ఉంటున్నాడు. పల్లపు తిరుపతి అనే వ్యక్తి పాత పగలు మనసులో పెట్టుకొని అతను,అతని భార్య పల్లెపు స్వరూప, గుంజీకర్ ప్రకాష్, గుంజికర్ సింధు,పల్లెపు అరవింద్ జులై 31 న సాయంత్రం 5:30 గంటలకు మద్యం సేవించి మా ఇంటి దగ్గర వచ్చి నన్ను నా భార్య కనకమ్మ ను నా కొడుకు రాజేష్ ను ఇష్టం వచ్చినట్లు కులం పేరుతో బూతు మాటలు తిడుతూ చేతులతో కొట్టి కులం పేరుతో తిట్టి కొట్టినారని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవి తెలిపారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం

## నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు - అత్యవసరం అయితే తప్ప సెలవులు తీసుకోవద్దని ఆదేశం**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** ఈ నెల 5 నుండి 9వ తేదీ వరకు కొనసాగనున్న 'స్వచ్ఛదనం -పచ్చదనం' కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హెచ్చరించారు. ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచా యతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం-పచ్చదనంపై సమీక్ష నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలోని వార్డులలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్.ఎంలు, మెడికల్ ఆఫీసర్లను కూడా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించవచ్చని సూచించారు. తక్షణమే కమిటీలను ఏర్పాటు చేసుకుని, మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నందున అధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, అత్యవసరమైతే తప్ప ఎవరూ సెలవులు పెట్టకూడదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తనతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా సందర్శించిన సమయాలలో ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు ఉంటే, సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులుగా పరిగణించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హితవు పలికారు. అదేవిధంగా తాగునీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వంటి కేసులు నమోదైతే తక్షణమే స్పందిస్తూ యుద్ధప్రాతిపదికన నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండుమూడు నెలలపాటు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభం రోజున ఎక్కడికక్కడ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు తదితర చోట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాటి ఆవరణలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు క్రియాశీలకపాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వారందరు స్వచ్ఛదనం - పచ్చదనంలో పాలుపంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, జెడ్పి సీఈఓ ఉష, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ చక్రవర్తుల తరుణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోండి

- ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టిన జడ్ చొంగ్తూ
- హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ
- బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన కమిషనర్ అదనపు కలెక్టర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 02 (నినాదం న్యూస్):** వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టిన జడ్ చొంగ్తూ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సిడిఎంఏ విపి గౌతమ్ తో కలిసి పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు మునిసిపల్ కమిషనర్ లు డి ఎం, హెచ్ ఓ తగు సూచనలు చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగరం లో వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చేపట్టిన ముందస్తు చర్యలను కమిషనర్ వివరిస్తూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో దోమల నిర్మూలనకు పట్టిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని ఇందుకోసం జవాన్లకు పారిశుధ్య సిబ్బందికి దోమల నివారణ కు ఉపయోగించే ఫెస్టిసైడ్ ల వినియోగం గురించి అవగాహన కలిగించడం జరిగిందని, దీర్ఘ కాలం నిలువ ఉండే నీటిలో గంబూసియ చేపలను వదలడం జరిగిందని డెంగ్యూ తరహా కేసులు నమోదైన నేపథ్యంలో అట్టి ప్రాంతం లో చుట్టు పక్కల 50 ఇండ్ల లో దోమల నివారణ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రతి రోజు 200 మంది మలేరియా సిబ్బంది విధుల్లో ఉన్నారని, బల్దియా వ్యాప్తంగా 155 పాఠశాలల్లో డెంగ్యూ మలేరియా వ్యాధుల పట్ల అవగాహన కోసం ప్రచారకర్తలు గా విద్యార్థులను నియమించామని, హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కోసం ప్లకార్డులు బ్యానర్ ల ద్వారా ర్యాలీ లు నిర్వహిస్తూ అవగాహన కలిగిస్తున్నామని, ఇప్పటివరకు 36 డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగిందని ఎలాంటి మరణాలు సంభవించలేదని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి పటిష్ట ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ నర్సింహా పాల్గొన్నారు.

## ఉలర్ఝ్‌తో ముందుకొచ్చిన జాన్వీ



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ శుక్రవారం ఉలర్ఝ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కథల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు. 'కెరీర్‌ను మార్చే అవకాశమైనా.. జుట్టు లేకుండా కనిపించే పాత్రను అంగీకరించను అన్నారు. 'ఎలాంటి పాత్రలో నటించకూడదని నిర్ణయించుకున్నారు?' అని యాంకర్ అడగ్గా జాన్వీ స్పందించారు. హెయిర్ లేకుండా నటించాల్సి వస్తే నేనెప్పుడూ సున్నితంగా తిరస్కరిస్తా. ఎంత కష్టమైన పాత్రైనా చేస్తాను కానీ జుట్టు లేకుండా కనిపించేందుకు ఇష్టపడను. 'ఉలర్ఝ్'లోని పాత్ర కోసం దర్శకుడు నా హెయిర్‌ను కొంత కట్ చేయాలని సూచించారు. అందుకు నేను ఆయనతో గొడవపడ్డా నా తొలి సినిమా 'ధడక్' కోసం జుట్టు కత్తిరించుకున్నా. 'ఎందుకిలా చేశావ్?' అంటూ మా అమ్మ అరిచింది. ఏ రోల్ కోసమైనా హెయిర్ కట్ చేసుకోవద్దని చెప్పింది. నా జుట్టంటే ఆమెకు అంత ఇష్టం. మూడ్రోజులకోసారి ఆయిల్ రాసి మసాజ్ చేస్తది. అమ్మ కారణంగానే హెయిర్ కట్ చేసుకోను' అని అంది జాన్వీకపూర్. గుల్షన్ , జాన్వీకపూర్, రోషన్ మాథ్యు కలిసి నటించిన చిత్రమిది. దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందింది. జాతీయ అవార్డు గ్రహీత సుధాన్షు సరియా దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆమె తెలుగులో దేవర చిత్రంలో నటిస్తోంది. రెండు పార్టులుగా ఈ చిత్రం తెరకెక్కనుంది. తదుపరి రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కే చిత్రంలో ఆమె అవకాశం అందుకుంది.

## విజయ్ దేవరకొండ చిత్రం వచ్చే ఏడాదికి విడుదల



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' నుంచి పోస్టర్ వచ్చి నెలలు గడిచిపోవడంతో అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురుచూ స్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. మూవీ విడుదల తేదీని ప్రకటిస్తూ నిర్మాత ఓ పోస్టర్ షేర్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపారు. 7 ఏళ్లుగా గౌతమ్ తిన్ననూరితో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనపై నమ్మకంతో చెబుతున్నాను.. ఈసారి మళ్లీ రౌడీ హీరో విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. ఆగస్టులోనే దీని టైటిల్‌ను ప్రకటిస్తాం అని పేర్కొన్నారు. 'విధి పిలి చింది.. రక్తపాతం ఎదురుచూస్తోంది.. కొత్త రాజు ఉద్భవిస్తాడు' అనే క్యాప్షన్‌ను పంచు కున్నారు. పస్తుతం దీని షూటింగ్ శ్రీలంకలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణసంస్థ స్పందించింది. డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. ఇందులో విజయ్‌దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## నినాదం సినిమా




## ఓటిటిలోకి ప్రియదర్శి డార్లింగ్




ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మిశ్రమ స్పందనను తెచ్చుకుంది. ఇప్పుడు ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. కథ విషయానికి వస్తే.. ఒక ట్రావెల్ ఏజెన్సీలో పని చేసే రాఘవకు పెళ్లి చేసుకొని హనీమూన్‌కు పారిస్ వెళ్లాలని కలలు కంటూ ఉంటాడు. ఈక్రమంలో ఒకటి రెండు సంబంధాలు పెళ్లి వరకు వచ్చి డిప్రెషన్‌లోకి వెళతాడు. అలాంటి సమయంలో ఆనంది (నభ నటేష్) పరిచయం అవడం, వివాహం చేసుకోవడం జరిగి పోతాయి. తీరా అసలువిషయం అప్పుడే మొదలవుతుంది. ఆనందికి మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ అనే వ్యాధి ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఆమె ఏ నిమిషం ఎలా ఉంటుంది, ఎలా ప్రవర్తిస్తుందనే విషయం అసలు అంతుచిక్కదు. ఈ నేపథ్యంలో రాఘవ ఆనందితో ఎలా కాపురం చేశాడు, హనీమూన్ కల తీరిందా లేక ఇద్దరూ విడిపోయారా? అసలు ఆనంది ఎవరు, ఆమె నేపథ్యం ఏంటి? ఆమె గతం గురించి తెలిసిన రాఘవ చివరికి ఏమి చేశాడు? అనే ఆసక్తికరమైన కథకథనాల చుట్టూ సినిమా సాగుతూ నవ్వులు పూయిస్తుంది. ఇప్పుడు ఈ చిత్రాన్ని నెల రోజులలోనే ఈ నెల 13వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. సో ఎవరైతే థియేటర్లలో మిస్సయ్యారో ఇక ఇంట్లోనే కుటుంబంతో కలిసి చూసి ఆనందించండి.

## అక్షయ్ ఖేల్‌ఖేల్‌మే ట్రైలర్ విడుదల



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, తాప్సీ పన్ను ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం 'ఖేల్ ఖేల్ మే'. ఈ సిని మాకు ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. కామెడీ , ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో వాణి కపూర్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్, ప్రగ్యా జైస్వాల్, ఫర్దీన్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా విడుదల చేయ నున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తే.. తమిళం లో హిట్ అయిన లవ్ టూడే సినిమా స్టోరీ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. అక్షయ్ కుమార్, తాప్సీ, వాణి కపూర్ అంతా ఫ్రెండ్స్. ఒక పార్టీలో వీళ్లం దరు కలుసుకోని ఒక గేమ్ ఆడదాం అనుకుంటారు. ఇంతకీ ఆ గేమ్ ఏంటి అంటే.. అందరు తమ ఫోన్స్ అన్ లాక్ చేసి చూపించాలి. అయితే ఆ ఫోన్స్‌లో ఏం ఉంది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రస్తుతం జనరేషన్‌లో మొబైల్స్‌కి అలవాటు పడిన జనాలు ఏం చేస్తున్నారు. ఏం చూస్తున్నారు అనే స్టోరీతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రం 2016 ఇటాలియన్ కామెడీ థ్రిల్లర్ 'పర్ఫెక్ట్ స్టేం÷-రజర్స్ కి రీమేక్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL/2003/11288, CELL : +91 80742 79741